www.trinetnews.com

# తెలంగాణ ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 17 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు గురువారం ఆగస్ట్ 27, 2026 పేజీలు:12 వెల.10/-

## సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్.. అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనర్



2లో

## ఏడు రైలు మార్గాలు.. నాలుగు లైన్లుగా విస్తరణ: అశ్విని వైష్ణవ్



2లో

## రాహుల్ గాంధీకి బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి లేఖ

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
నిషేధిత భూముల అంశంపై ఎందుకు స్పందించడం లేదంటూ రాహుల్ గాంధీకి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు.



2లో

## సూర్యాపేట రోడ్డు ప్రమాదం.. సీఎం, మంత్రుల సంతాపం

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించారు.



2లో

## అమెరికాలో తెలంగాణ యువకుల దుర్మరణం

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
అమెరికా స్టేట్ ఫ్లోరిడాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు భారతీయులు మృతి చెందారు. మృతి చెందిన వాళ్లు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాళ్లని సమాచారం.







# నాగార్జునసాగర్‌లో మళ్లీ జల వివాదం

- బోర్డు అనుమతి లేకుండానే ఏపీ నీటి విడుదల
- కుడి కాలువ ద్వారా 1,600 క్యూసెక్కులు విడుదల
- ఏపీకి కేటాయించిన 10 టీఎంసీలు ఇప్పటికే వినియోగం
- తెలంగాణకు ఇంకా నీటి వాటా మిగిలే ఉంది
- ఎడమ కాలువ ద్వారా తెలంగాణ 1,000 క్యూసెక్కులు విడుదల
- ఇరు రాష్ట్రాల మధ్య మళ్లీ ఉద్రిక్తత
- సాగర్ నీటిపై మళ్లీ పంచాయితీ!

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ దగ్గర మరోసారి జల వివాదం తెరపైకి వచ్చింది. ఇరు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులు, వినియోగంపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మే నెలలో కృష్ణా నృష్ణా బోర్డు సమావేశంలో ఇరు రాష్ట్రాలకు నీటిని కేటాయించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీలు, తెలంగాణకు 15 టీఎంసీల నీటిని కేటాయించారు. అయితే ఏపీ తనకు కేటాయించిన 10 టీఎంసీల నీటిని ఇప్పటికే పూర్తిగా వినియోగించుకుంది.

ఈ తరుణంలో కృష్ణా నృష్ణా బోర్డు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ, ఏపీ ఇరిగేషన్ , జెన్‌కో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి. కుడి కాలువ పవర్‌హౌస్ ద్వారా ఏకంగా 1600 క్యూసెక్కుల నీటిని ఏపీ అధికారులు విడుదల చేశారు.మరోవైపు, తెలంగాణకు ఇంకా నీటి వాటా మిగిలి ఉండటంతో.. స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. తెలంగాణ వాటాలో భాగంగా ఎడమ కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నిబంధనలకు విరుద్ధంగా, బోర్డు అనుమతి లేకుండా ఏపీ నీటిని విడుదల చేయడంపై ఇప్పుడు తీవ్ర వివాదం చెలరేగింది.

## సీజీపీ నిరసనల తర్వాత.. ఇన్‌స్టాలో మోదీ, రాహుల్ క్రేజ్

- యువతను ఆకట్టుకునేందుకు నేతల సోషల్ మీడియా ఫోకస్
- ఇన్‌స్టాగ్రామ్‌లో మోదీ, రాహుల్ గాంధీ ఎంగేజ్‌మెంట్ భారీగా పెరుగుదల
- మోదీ ఇన్‌స్టా ఎంగేజ్‌మెంట్ 289.9% పెరుగుదల
- రాహుల్ గాంధీ ఎంగేజ్‌మెంట్ 180.7% పెరుగుదల
- మోదీ పోస్టులకు సగటు ఎంగేజ్‌మెంట్ 11.9 లక్షల నుంచి 46.3 లక్షలకు
- రాహుల్ పోస్టులకు 1.52 లక్షల నుంచి 4.26 లక్షలకు పెరుగుదల
- విద్యార్థులతో మోదీ వీడియోలు.. రాహుల్ AMA సెషన్లు
- యువతలో రాజకీయ నేతల సోషల్ మీడియా ప్రభావం పెరుగుతోంది
- ఇన్‌స్టాలో యువతను ఆకట్టుకుంటున్న అగ్రనేతలు!





2లో

## ప్రజల ఆస్తులపై ప్రభుత్వమే కబ్జాదారు : హరీశ్‌రావు

- ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే 22ఏలో చేర్చారు
- ప్రభుత్వమే భూముల పాలిట కబ్జాదారుగా మారిందని ఆరోపణ
- కూకట్‌పల్లిలో 22ఏ బాధితులతో హరీశ్‌రావు సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వం భూముల కేంద్రంగా పాలన సాగిస్తోందని విమర్శ
- రెండున్నరేళ్లలో రూ.30 వేల కోట్ల విలువైన భూములు అమ్మారని ఆరోపణ
- ప్రజల భూములు సైతం 22ఏ నిషేధిత జాబితాలోకి తెస్తున్నారని విమర్శ
- భూములు సేకరించి అనుచరులకు కట్టబెడుతున్నారని ఆరోపణ
- ప్రజల భూములకు రక్షణ ఏది?



2లో..

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టారని, ప్రభుత్వమే ప్రజల ఆస్తుల పాలిట కబ్జాదారుగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర తీఝశీ) విమర్శించారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో 22ఏ నిషేధిత భూముల బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు."గతంలో కేసీఆర్.. ప్రజలు కేంద్రంగా పాలన సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూములు కేంద్రంగా పాలన సాగిస్తోంది. కేసీఆర్ సీఎం కాగానే.. ముందుగా ప్రజల సమస్యలపై దృష్టి సారించారు.

## ఆగస్టు 29న ఎథిక్స్ కమిటీ కీలక భేటీ



- » పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై మరోసారి విచారణ
- » మార్చి అసెంబ్లీ ఘటనపై ఇప్పటికే వివాదం
- » కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యల ఆరోపణలు
- » కౌశిక్ రెడ్డిపై గతంలోనూ పలు ఫిర్యాదులు
- » జులైలో సమావేశమైనా నిర్ణయం వెలువడలేదు
- » ఆగస్టు 29న మరోసారి భేటీ కానున్న ఎథిక్స్ కమిటీ
- » విచారణకు హాజరవుతానన్న కౌశిక్ రెడ్డి
- » కమిటీ నిర్ణయంపై తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ
- » తదుపరి చర్యలపై స్పీకర్ నిర్ణయం కీలకం
- » కౌశిక్ రెడ్డిపై వేటు పడుతుందా?

02

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## 'సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత వ్యాఖ్యలతో నాకేం సంబంధం'



2లో..

- సుస్మిత వ్యాఖ్యలతో నాకేం సంబంధం లేదు: రాజగోపాల్‌రెడ్డి
- మునుగోడు నిధుల కోసమే భట్టిని కలిశా
- రేవంత్‌పై వ్యక్తిగత విమర్శలు చేయలేదు
- కాంగ్రెస్‌లో తెలంగాణ నాయకత్వాన్ని తొక్కే కుట్ర
- ఉద్యమ నేతలను విమర్శిస్తే ఊరుకోం
- సుస్మిత అంశం ఏఐసీసీ కమిటీ చూస్తుంది

## కాంగ్రెస్‌ను వీడేది లేదు: కొండా మురళి

- సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు
- "నా బిడ్డ ప్లాన్-బి ఏంటో తెలియదు"
- సోనియా, రాహుల్, ప్రియాంకపై పూర్తి విశ్వాసం
- క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వరకు మౌనం
- కొండా సురేఖ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు



2లో..

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు."కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ ప్లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది. ప్లాన్-బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను" అని కొండా మురళి వ్యాఖ్యానించారు.



2లో

## జీసీసీలకు హైదరాబాద్ తొలి ఎంపిక: శ్రీధర్‌బాబు

- గతేడాది రాష్ట్రానికి 75 జీసీసీలు
- వచ్చే ఏడాది మరో 100 జీసీసీలు లక్ష్యం
- ఐటీతో పాటు పలు రంగాల్లో పెట్టుబడులు
- హైదరాబాద్‌లో ఆక్టేవ్ కొత్త ఇన్నోవేషన్ సెంటర్
- జీసీసీలకు హైదరాబాద్ హబ్‌గా మారుతోంది

మాదాపూర్:
ప్రపంచస్థాయి కంపెనీలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు తొలి ఎంపికగా హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గతేడాది రాష్ట్రంలోకి 75 జీసీసీలు వచ్చాయన్నారు. వచ్చే ఏడాది నాటికి మరో 100 సెంటర్లను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఆక్టేవ్ ఇంటెలిజెన్స్ సంస్థ హైటెక్ సిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్లోబల్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. నగరంలో కేవలం ఐటీ మాత్రమే కాకుండా స్పోర్ట్స్ టెక్నాలజీ, మీడియా, హాస్పిటాలిటీ, క్యాపిటల్ మార్కెట్స్, ట్రేడింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాలకు చెందిన కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం ఆగస్ట్ 27, 2026
www.trinetnews.com

# సూర్యాపేట రోడ్డు ప్రమాదం..
# సీఎం, మంత్రుల సంతాపం

బుధవారం ఉదయం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

**◆ మంత్రుల సంతాపం**

సూర్యాపేట బస్సు ప్రమాద ఘటనపై మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. మృతదేహాలకు త్వరగా పోస్టుమార్టం నిర్వహించాలని అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. పోస్టుమార్టం కోసం రెండు బృందాల ఏర్పాటు చేయాలని, మృతదేహాలను కుటుంబ సభ్యులకు త్వరగా అప్పగించాలని సూచించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడా ప్రమాదంపై దిగ్భ్రాంతి తెలిపారు.

**◆ ప్రభుత్వం ఆదుకోవాలి**

సూర్యాపేట రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. కోదాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఊహించని ఈ ప్రమాదంలో ఆత్మీయులను కోల్పోయి శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

**◆ ఘటనా స్థలంలో కలెక్టర్**

కోదాడ మండలం ద్వారకుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య పరామర్శించారు.

**◆ డ్రైవర్ మారిన మరుక్షణమే..**

తాను డ్యూటీ మారిన తర్వాతనే ప్రమాదం జరిగిందని రెండో డ్రైవర్ మీడియాతో చెప్పారు. సూర్యాపేటలో తాను డ్రైవింగ్‌ను మరో డ్రైవర్‌కు అప్పగించి, పడుకున్నానని వెల్లడించారు. తర్వాత కొద్దిసేపటికే ప్రమాదం సంభవించిందని తెలిపారు. బస్సులో 42 మంది ఉన్నారని చెప్పారు.

**◆ కొద్దిలో బతికిపోయా**

వెనుక సీటులో కూర్చోవడం వల్ల ప్రమాదం నుంచి కొద్దిలో ప్రాణాలతో బయటపడ్డానని ఓ ప్రయాణికుడు తెలిపారు. రాఖీ పండుగ కోసం చెల్లెలు దగ్గరికి వెళుతుండగా ప్రమాదం బారిన పడ్డానని చెప్పారు. ఇనుప రాడ్ తన ముఖం వరకు వచ్చి ఆగడంతో బతికిపోయానని వెల్లడించారు. బస్సు సూర్యాపేటలో ఆగి.. మళ్లీ స్టార్ట్ అయిన 15 నిమిషాల్లోనే ఈ యాక్సిడెంట్ జరిగిందని తెలిపారు.

## ఆగస్టు 29న ఎథిక్స్ కమిటీ కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది మార్చిలో జరిగిన అసెంబ్లీ సెషన్ లో సీనియర్ సభ్యుడైన కడియం శ్రీహరిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. కౌశిక్ రెడ్డి అనైతిక వ్యవహార శైలిపై గతంలో సభకు చాలా కంప్లైంట్స్ వచ్చాయి. ఈ క్రమంలో జులైలో ఎథిక్స్ కమిటీ పాడికౌశిక్ రెడ్డి వ్యవహారంపై సమావేశమైంది కానీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

ఈ క్రమంలో ఎథిక్స్ కమిటీ ఆగస్టు 29న మరో సారి సమావేశం కానుంది. ఎథిక్స్ కమిటీ సమావేశానికి హాజరవుతానని కౌశిక్ రెడ్డి అన్నారు. ఎథిక్స్ కమిటీ సమావేశానికి హాజరుకావాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ కమిటీ విచారణ అనంతరం తీసుకునే నిర్ణయం, స్పీకర్ తీసుకోబోయే చర్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరంగా మారాయి.

2026 మార్చి 29న తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచితంగా ప్రవర్తించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని తుపాకీతో కాల్చి చంపుతానని పాడి కౌశిక్ రెడ్డి బెదిరించారు. దీనిపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేయాలని మండిపడింది. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కౌశిక్ రెడ్డిపై అసెంబ్లీ ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేసింది.

## ప్రజల ఆస్తులపై ప్రభుత్వమే కబ్జాదారు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

తాగునీరు, విద్యుత్, హైదరాబాద్‌లో ట్రాఫిక్ వంటి సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించారు. ప్రాజెక్టుల నిర్మాణంతో వరి దిగుబడిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచింది. కేసీఆర్ ప్రతి ఆలోచన పేదల సంక్షేమం కోణంలోనే చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎక్కడ భూములున్నాయా.. వెంటనే అమ్మేస్తోంది. రెండున్నరేళ్లలో రూ.30వేల కోట్ల విలువైన భూములు అమ్మారు. భవిష్యత్‌లో ప్రభుత్వ అవసరాలకు కూడా లేకుండా భూములు అమ్ముతున్నారు. ఇప్పుడు ప్రజల భూములను కూడా 22ఏలో చేర్చి ఇబ్బందిపెడుతున్నారు. ప్రజల నుంచి భూములు సేకరించి తన అనుచరులకు కట్టబెడుతున్నారు"అని ఆరోపించారు.

## రాహుల్ గాంధీకి బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి లేఖ

మొదటిపేజీ తరువాయి

22ఏ నిషేధిత జాబితాపై కుట్ర చేసిందెవరో తేల్చాలి. 22ఏ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న భూదందాపై నెలరోజులుగా బీజేపీ పోరాటం చేస్తుంది. ఆధారాలతో అసెంబ్లీకి నేను చర్చకు వస్తే రాకుండా మంత్రి పారిపోయారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి" అని పేర్కొన్నారు. కుట్ర చేసి నిషేధిత జాబితాలో భూములు పెడితే విచారణ జరపాలి. సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ లేదా హౌజ్ కమిటీ వేస్తారా స్పష్టం చేయాలి. భూ భారతి మంత్రులకు నగల, వజ్రాల హారంగా మారింది. కాంగ్రెస్ 33 నెలల పాలనలో భూ భారతి అతిపెద్ద కుంభకోణం. సీఎం రేవంత్ చెప్పిన అసలు కుట్ర ఎవరనే కేబినెట్‌లోనే జరుగుతుంది. 22ఏ బాధితులకు న్యాయం చేయాలి. కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. బాధ్యులపై క్రిమినల్ కేసులు కూడా పెట్టాలి. 22ఏ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి. అంతేకాదు సీబీఐ విచారణ కోరుతూ ప్రభుత్వం లేఖ రాయాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీనామా చేయాలి" అంటూ మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## జీసీసీలకు హైదరాబాద్ తొలి ఎంపిక: శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

ఆక్టేవ్ సీఈవో మటియాస్ స్టైన్‌బర్గ్ మాట్లాడుతూ.. తమ సంస్థ తదుపరి వృద్ధి దశను కొనసాగించడానికి హైదరాబాద్ అన్నివిధాలా అనువైన ప్రదేశం అన్నారు. ప్రపంచస్థాయి ఇంజినీరింగ్ ప్రతిభ, శక్తివంతమైన టెక్నాలజీ ఎకో సిస్టమ్, బలమైన ఆవిష్కరణల సంస్కృతి.. హైదరాబాద్ సొంతమన్నారు. ఆక్టేవ్ ఇండియా ప్రాడక్ట్ అండ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ కొనిదెన మాట్లాడుతూ.. ఇన్నోవేషన్ సెంటర్ కేంద్రంగా సాఫ్ట్‌వేర్, ఏఐ, డేటా, క్లౌడ్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అంశాల్లో సేవలు, ఆవిష్కరణలు ఉంటాయన్నారు.

## సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్.. అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనర్



మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్:**

నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. "బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని క్లెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు.ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ ఎస్ఎస్.ఎఐఆర్.గవ్.ఇన్ లో మొబైల్ ఐఎంఈఐ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి" అని సీపీ సూచించారు.

## హైదరాబాద్ నుంచి నేపాల్ వెళ్లిన యాత్రికులు సురక్షితం



**హైదరాబాద్:**

నేపాల్‌లో మెరుపు వరదలు సంభవించి సుమారు 500 మంది గల్లంతయ్యారు. 95 మంది మృతిచెందారు. ఇక హైదరాబాద్ నుంచి 153 మంది యాత్రికులు ఓ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నేపాల్ వెళ్లారు. వీరిలో అనారోగ్యం కారణంగా 16 మంది గదిలోనే బస చేయడంతో సురక్షితంగా బయటపడ్డారు. మిగతా యాత్రికుల ఆచూకీపై ఆందోళన నెలకొనగా, వారు సురక్షితంగా ఉన్నట్లు తెలిసింది.

**చిక్కుకుపోయిన ఆదోనికి చెందిన కుటుంబం**

కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన భాస్కర్‌శాస్త్రి కుటుంబం కైలాస మానసరోవర్ యాత్రకు వెళ్లి చిక్కుకుంది. ఈ మేరకు భాస్కర్ శాస్త్రి అక్కడి నుంచి న్యూస్‌టుడేకు ఫోన్‌లో వివరాలు వెల్లడించారు. "మానసరోవర్ యాత్ర కోసం ఈనెల 10న భార్య శారద, కుమారుడు రఘునాథ్, కోడలు హన్సికతో కలిసి వెళ్లాం. బెంగళూరు నుంచి సుభాష్ వైద్య స్వామిజీ ద్వారా నేపాల్‌కు చేరాం. మా బృందంలో 153 మంది ఉన్నారు. నేపాల్ నుంచి మూన్ హిమాలయ అనే ట్రావెల్స్ ద్వారా కైలాస యాత్ర చేపట్టాం. ఈనెల 25న మానసరోవర్ యాత్ర ముగించుకున్నాం. అంతా పరిక్రమ యాత్రకు వెళ్లేందుకు సిద్ధమయ్యాం. అయితే మాతో పాటు మొత్తం 16 మంది అస్వస్థతకు లోనవడంతో ఆగిపోయాం. మిగిలిన వారంతా పరిక్రమ యాత్రకు వెళ్లారు. వారి యాత్ర ఈనెల 28న మధ్యాహ్నంతో ముగియాల్సి ఉంది.

ఇప్పుడు మేము చైనా ఇమిగ్రేషన్ ప్రాంతంలోని దార్చింగ్ ప్రాంతంలో సురక్షితంగా ఉన్నాం. నేపాల్‌లో వరదలు వచ్చి మేము ప్రయాణించే మార్గాలు మొత్తం కొట్టుకుపోయాయని తెలిసి తీవ్ర ఆందోళనకు గురయ్యాం. సెప్టెంబరు 1న కాఠ్‌మాండూ నుంచి హైదరాబాద్‌కు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకున్నాం. ఆ లోపు కాఠ్‌మాండూకు ఎలా చేరుకోవాలో తెలియడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మమ్మల్ని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకెళ్లేలా చూడాలి" అని భాస్కర్ శాస్త్రి ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆదోని భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.. భాస్కర్ శాస్త్రి కుటుంబంతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి సురక్షితంగా ఆదోని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇచ్చారు.

## ఏడు రైలు మార్గాలు.. నాలుగు లైన్లుగా విస్తరణ: అశ్విని వైష్ణవ్



మొదటిపేజీ తరువాయి

దేశంలో రద్దీ ఎక్కువగా ఉండే ఏడు కీలక రైలు మార్గాల అభివృద్ధిపై కేంద్రం దృష్టి సారించింది. ఈ మార్గాలను నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. దీనికి సంబంధించి 'ఎక్స్' వేదికగా ఆయన వివరాలు వెల్లడించారు. భవిష్యత్తులో పెరగనున్న ప్యాసింజర్, సరకు రవాణా డిమాండ్‌ను నెరవేర్చేందుకు, తక్కువ ట్రాన్స్‌పోర్ట్ వ్యయం, పర్యావరణహితమైన రైల్వే వ్యవస్థ ఏర్పాటుకు ఈ విస్తరణ కీలకమని పేర్కొన్నారు.

"ఢిల్లీ-హౌడా, హౌడా-చెన్నై, చెన్నై-ముంబయి, ముంబయి-ఢిల్లీ, ఢిల్లీ-చెన్నై, ముంబయి-హౌడా, ఢిల్లీ-గువాహటి.. ఈ ఏడు రైలు మార్గాలు హైడెన్సిటీ నెట్‌వర్క్‌లో భాగం. ఇవి 11 వేల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. దేశ రైల్వే నెట్‌వర్క్‌లో వీటి వాటా 16 శాతంగానే ఉన్నప్పటికీ.. మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో 41 శాతం రాకపోకలు ఈ మార్గాల్లోనే సాగుతున్నాయి. ఈ మార్గాల్లో ఇప్పటికే కొన్ని చోట్ల నాలుగు లైన్లు ఉన్నాయి. మొత్తం నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లుగా విస్తరించడం ద్వారా ప్రయాణికులు, సరకు రవాణా సామర్థ్యం పెంపు సాధ్యమవుతుంది" అని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

## సీజేపీ నిరసనల తర్వాత.. ఇన్‌స్టాలో పెరిగిన మోదీ, రాహుల్ క్రేజ్

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో ఇటీవల జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసన అనంతరం జెన్‌జీకి దగ్గరకావడానికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో పలు వీడియోలు షేర్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లలో పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడిన వీడియోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. పలువురు కేంద్రమంత్రులు కూడా యువతతో మమేకమవ్వడానికి ఆసక్తి చూపించారు. దీని ఫలితం ఇన్‌స్టాగ్రామ్ లో కనిపించినట్లు 'డేటా బిగిన్స్' అనే సంస్థ నివేదికలు వెల్లడించాయి. ఈ సమయంలో ప్రధాని మోదీ, రాహుల్ గాంధీల ఇన్‌స్టా ఎంగేజ్‌మెంట్ రేట్స్ భారీగా పెరిగినట్లు తెలిపాయి. నిరసనలకు ముందు.. జులై 20 తర్వాత గణాంకాలను క్రోడీకరించి ఈ డేటాను వెలువరించాయి.

నివేదికల ప్రకారం.. ఇన్‌స్టాగ్రామ్‌లో మోదీ ఎంగేజ్‌మెంట్ రేట్ (అత్యధిక వ్యూస్, లైక్స్, షేర్స్, కామెంట్స్) 289.9శాతం పెరిగింది. ఆయన తర్వాతి స్థానంలో 180.7శాతంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలిచారు. నిర్దిష్ట సమయంలో వీరు వరుసగా వీడియోలు షేర్ చేయడంతో అగ్ర నేతల ఖాతాలకు ఆదరణ బాగా పెరిగినట్లు తెలుస్తోంది. వీరితో పాటు వీరి పార్టీ ఖాతాల వ్యూస్ సైతం పెరగడం గమనార్హం.

ఈ నిర్దిష్ట కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ ఖాతాను ఎక్కువ మంది వీక్షించారు. దీంతో ఆయన ఒక్కో పోస్టుకు ఎంగేజ్‌మెంట్ 1,190,000 నుంచి 4,630,000లకు పెరిగింది. మునుపటి స్థాయి కంటే ఇది దాదాపు 3.9 రెట్లు ఎక్కువ. రాహుల్ గాంధీ ఖాతా వీక్షణల్లోనూ గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఆయన సగటు ఎంగేజ్‌మెంట్ 1,52,000 నుంచి 4,26,000లకు పెరిగింది. యువతను ఆకట్టుకోవడానికి, రాజకీయ దృష్టిని ఆకర్షించడానికి ఇన్‌స్టాగ్రామ్ ప్రధాన సోషల్ మీడియా వేదికగా కొనసాగుతోంది.

## 'సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత వ్యాఖ్యలతో నాకేం సంబంధం'

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ నాయకత్వాన్ని తొక్కివేసే ప్రయత్నం జరుగుతోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి కొండా సురేఖ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి వివాదాన్ని సర్దుమణిచే ప్రయత్నంలో భాగంగా కొండా మురళి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో భేటీ కాగా, ఆ సమావేశంలో రాజగోపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారన్న ప్రచారంపై ఆయన స్పందించారు.

కొండ సుస్మిత పటేల్ వ్యాఖ్యలకు నాకు సంబంధం లేదు. మునుగోడు అభివృద్ధి నిధుల విషయై చర్చించేందుకు భట్టి విక్రమార్కను కలిశాను. నేను ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయలేదు. తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తిని నేను. ఎంపీ, ఎమ్మెల్యేగా తెలంగాణ కోసం ఆనాడు ఫైట్ చేశా.

తెలంగాణ ఏర్పాటులో భాగస్వామ్యం లేని వాళ్ళు ఇవాళ విమర్శలు చేస్తున్నారు.నా పైన విమర్శలు చేసే వాళ్ళు వాళ్ళ స్థాయి ఏంటో గుర్తు చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ నాయకత్వాన్ని తొక్కి వేసే ప్రయత్నం జరుగుతుంది. ఉద్యమంలో లేనివాళ్లు ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉండవచ్చు. కొండా సుస్మిత పటేల్ అంశాన్ని ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది. నాలాంటి ఉద్యమ నేతలను విమర్శ చేస్తే తెలంగాణ సమాజం ఊరుకోదు. ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం'అని హెచ్చరికలు జారీ చేశారు.

## అమెరికాలో తెలంగాణ యువకుల దుర్మరణం

మొదటిపేజీ తరువాయి




మృతుల్లో ఓ యువకుడు నిజామాబాద్ వాసిగా నిర్ధారణ అయ్యింది. మిగతా ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది. ఫ్లోరిడా హైవే పెట్రోల్ అందించిన సమాచారం ప్రకారం.. తెల్లవారుజామున వాళ్లు ప్రయాణిస్తున్న కారు ఓ చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తోంది. ప్రమాదం గురించి కుటుంబ సభ్యులకు అక్కడి అధికారులు సమాచారం చేరవేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన రాహుల్.. మూడు నెలల కిందట ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాడు. ప్రమాదంలో అతను మరణించినట్లు తల్లిదండ్రులకు సమాచారం అందింది. ఈ వార్తతో ముగ్గురి స్వస్థలాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాల్ని స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు జోడించాలి: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026

భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. కోట్లాది మంది రైతులు నేరుగా, పరోక్షంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలోనూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంతో లికృత్రిమ మేధస్సు (ఏఐ)లిని అనుసంధానం చేయడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులు, పంటలకు వచ్చే కొత్త రకాల తెగుళ్లు, పెరుగుతున్న సాగు వ్యయం, నీటి కొరత, మార్కెట్ ధరల్లో హెచ్చుతగ్గులు వంటి సమస్యలు రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికత రైతులకు సరైన సమయంలో సరైన సమాచారం అందించగలదని కేంద్ర మంత్రి తెలిపారు.కృత్రిమ మేధస్సు ద్వారా వాతావరణ పరిస్థితులను ముందుగానే విశ్లేషించి రైతులకు హెచ్చరికలు ఇవ్వవచ్చు. వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలుల వేగం వంటి అంశాలను పరిశీలించి ఏ పంట వేయాలి, ఎప్పుడు వేయాలి, ఎంత నీరు అవసరం వంటి విషయాల్లో రైతులకు ఉపయోగకరమైన సూచనలు అందించవచ్చు. దీంతో ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని కొంతవరకు తగ్గించే అవకాశం ఉంటుంది.పంటలకు వచ్చే తెగుళ్లు, వ్యాధులను గుర్తించడంలోనూ కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషించగలదు. రైతులు తమ పంటల ఫోటోలను ప్రత్యేక సాంకేతిక వ్యవస్థలో నమోదు చేస్తే, పంటకు వచ్చిన సమస్యను గుర్తించి అవసరమైన చర్యలను సూచించే అవకాశం ఉంది.




దీనివల్ల వ్యాధి తీవ్రతను ప్రారంభ దశలోనే గుర్తించి పంటలను కాపాడుకోవచ్చు.నీటి వినియోగంలో కూడా కృత్రిమ మేధస్సు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతి పంటకు అవసరమైన నీటి పరిమాణాన్ని అంచనా వేసి, ఎప్పుడు నీరు పెట్టాలో రైతుకు సూచనలు అందించవచ్చు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇది ఉపయోగపడుతుంది. ముఖ్యంగా నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో సూక్ష్మ సేద్యం, సాంకేతిక ఆధారిత నీటి నిర్వహణకు ఏఐ దోహదపడుతుంది.నేల పరీక్షలు, పంటల ఎంపిక, ఎరువుల వినియోగం వంటి అంశాల్లో కూడా కృత్రిమ మేధస్సు రైతులకు మార్గదర్శకంగా ఉంటుంది. భూమి స్వభావం, నేలలోని పోషకాలు, వాతావరణ పరిస్థితులు వంటి వివరాలను విశ్లేషించి ఏ పంటకు ఏ రకమైన ఎరువులు అవసరమో సూచించవచ్చు. తద్వారా అనవసరంగా ఎరువులు, పురుగుమందులు వాడటాన్ని తగ్గించవచ్చు. దీనివల్ల సాగు ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా మేలు జరుగుతుంది.వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌లోనూ ఏఐ సాంకేతికతను వినియోగించవచ్చు. మార్కెట్‌లో వివిధ పంటలకు ఉన్న డిమాండ్, ధరల పరిస్థితి, భవిష్యత్ అవసరాలను అంచనా వేసి రైతులకు ముందస్తు సమాచారం అందించవచ్చు. దీని ద్వారా ఏ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందో రైతులు తెలుసుకుని సాగు ప్రణాళిక రూపొందించుకునే అవకాశం ఉంటుంది.అయితే కృత్రిమ మేధస్సు సాంకేతికత నిజమైన అర్థంలో రైతులకు చేరాలంటే గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. రైతులకు సులభంగా అర్థమయ్యే భాషలో సాంకేతిక సమాచారం అందించాలి. స్మార్ట్‌ఫోన్ వినియోగం, డిజిటల్ సేవలపై రైతులకు శిక్షణ ఇవ్వాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ప్రభుత్వ శాఖలు కలిసి రైతులకు అనువైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి.చిన్న, సన్నకారు రైతులు కూడా ఈ సాంకేతిక విప్లవం ప్రయోజనాలను పొందేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కేవలం పెద్ద రైతులు, కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాకుండా ప్రతి రైతు వద్దకు కృత్రిమ మేధస్సు సేవలు చేరాలి. రైతుల అనుభవాన్ని ఆధునిక సాంకేతికతతో కలిపినప్పుడే వ్యవసాయ రంగంలో నిజమైన పురోగతి సాధ్యమవుతుంది.భవిష్యత్ భారత వ్యవసాయం సంప్రదాయ జ్ఞానంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కృత్రిమ మేధస్సును వ్యవసాయంతో అనుసంధానం చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడం, పంట నష్టాలను తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం సాధ్యమవుతుంది.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చేసిన ఈ సూచన భారత వ్యవసాయ రంగ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా ఉంది. రైతు చేతిలో నాగలి ఉన్నట్లే, నేటి ఆధునిక యుగంలో అతని చేతిలో సాంకేతిక పరిజ్ఞానం కూడా ఉండాలి. వ్యవసాయంతో ఏఐని జోడించడం ద్వారా భారత రైతుకు మరింత భద్రత, అధిక దిగుబడి, మెరుగైన ఆదాయం అందే మార్గం సుగమమవుతుందని ఆశించవచ్చు.

# సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి..!




ట్రైనట్ న్యూస్ 26 ఆగస్టు

కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కంటైనర్‌ను ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా, సుమారు ఇరవై మంది తీవ్రంగా గాయపడ్డారు.హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు ప్రయాణిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, ద్వారకుంట సమీపంలో నిలిచి ఉన్న కంటైనర్‌ను బలంగా ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. పలువురు ప్రయాణికులు బస్సులోనే ఇరుక్కుపోవడంతో ఘటనాస్థలిలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి.ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో చిక్కుకున్న ప్రయాణికులు సహాయం కోసం ఆర్తనాదాలు చేశారు. స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని బస్సులో ఇరుక్కున్న వారిని బయటకు తీసేందుకు శ్రమించారు.గాయపడిన వారిని హుటాహుటిన సమీప ఆసుపత్రులకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ లేదా ఇతర కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుదల

ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026

హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగుతున్న నేపథ్యంలో, తాజాగా పసిడి ధరలో కొంత తగ్గుదల నమోదైంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్న వినియోగదారులకు కొంత ఊరట లభించింది.బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, అమెరికా డాలర్ విలువ, వడ్డీ రేట్లపై అంచనాలు, ప్రపంచ ఆర్థిక పరిణామాలు ప్రధాన ప్రభావం చూపుతున్నాయి. దేశీయంగా రూపాయి మారకం విలువ, దిగుమతి సుంకాలు, స్థానిక డిమాండ్ కూడా బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి.హైదరాబాద్‌లో నగల వ్యాపారులు, బులియన్ మార్కెట్‌లో ధరల మార్పులను



ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. ముఖ్యంగా పండుగలు, శుభకార్యాల సీజన్‌లో బంగారానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉండటంతో ధరలలో స్వల్ప మార్పులు కూడా కొనుగోలుదారులపై ప్రభావం చూపుతున్నాయి.అయితే బంగారం ధరలు రోజువారీగా మారే అవకాశం ఉన్నందున కొనుగోలు చేసే ముందు అదే రోజు స్థానిక మార్కెట్ ధరను నిర్ధారించుకోవాలని వ్యాపార వర్గాలు సూచిస్తున్నాయి. అలాగే ఆభరణాల ధరను లెక్కించే సమయంలో బంగారం ధరతో పాటు తయారీ చార్జీలు, వస్తు సేవల పన్ను, ఇతర వర్తించే ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.ప్రస్తుతం బంగారం ధరలో నమోదైన స్వల్ప తగ్గుదల పెద్దగా చెప్పుకోదగిన స్థాయిలో లేకపోయినా, మార్కెట్ పరిస్థితులను బట్టి రానున్న రోజుల్లో ధరలు మరింత మారే అవకాశం ఉంది. అంతర్జాతీయ పరిణామాలు, పెట్టుబడిదారుల ఆసక్తి, పండుగల డిమాండ్ వంటి అంశాలు భవిష్యత్ ధరలను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి.బంగారం కొనుగోలుదారులు ధరల తాజా పరిస్థితిని పరిశీలించి, అవసరానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం మంచిదని మార్కెట్ వర్గాలు సూచిస్తున్నాయి.

# వరుసగా నాలుగు రోజులు సెలవులు బ్యాంకులకు

**సెప్టెంబర్ 11 నుంచి 14 వరకు సెలవుల సందడి**




ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026

సెప్టెంబర్ నెలలో వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు రావడంతో ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలకు ముందస్తు ప్రణాళిక చేసుకునే అవకాశం లభించనుంది. సెప్టెంబర్ 11వ తేదీ శుక్రవారం నుంచి సెప్టెంబర్ 14వ తేదీ సోమవారం వరకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి.సెప్టెంబర్ 11వ తేదీ శుక్రవారం బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన పలు డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. సమ్మె కారణంగా బ్యాంకుల శాఖల్లో ప్రత్యక్ష సేవలు నిలిచిపోయే అవకాశం ఉన్నందున ఖాతాదారులు ముందుగానే తమ అవసరాలకు అనుగుణంగా నగదు లావాదేవీలు, చెక్కులు, ఇతర బ్యాంకింగ్ పనులను పూర్తి చేసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.సెప్టెంబర్ 12వ తేదీ శనివారం రెండో శనివారం కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవు ఉంటుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 13వ తేదీ ఆదివారం కావడంతో మరో సెలవు దినం వస్తుంది.ఇక సెప్టెంబర్ 14వ తేదీ సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా సెలవు ఉంటుంది. దీంతో శుక్రవారం నుంచి సోమవారం వరకు వరుసగా నాలుగు రోజుల విరామం ఏర్పడుతుంది.వరుస సెలవుల కారణంగా బ్యాంకింగ్ లావాదేవీలపై కొంత ప్రభావం పడే అవకాశం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం, ఇతర డిజిటల్ సేవలు సాధారణంగా అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే నగదు అవసరాలు ఉన్నవారు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవడం మంచిది.వినాయక చవితి సందర్భంగా ప్రజలు పండుగ ఏర్పాట్లలో నిమగ్నమయ్యే అవకాశం ఉండటంతో ఈ నాలుగు రోజుల సెలవులు కుటుంబాలతో గడపడానికి, స్వగ్రామాలకు వెళ్లడానికి, పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఉపయోగపడనున్నాయి.వరుసగా నాలుగు రోజుల సెలవులతో ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొననుంది.

# ఏడడుగుల సంబంధం -- జన్మజన్మల అనుబంధాన్ని చెప్పిన మధురగీతం

ట్రై నెట్ న్యూస్

పాటల ప్రత్యేకం పెరి. నాగేశ్వరరావు

తెలుగు సినీ గీతాల్లో భార్యాభర్తల పవిత్రమైన అనుబంధాన్ని, వివాహ బంధంలోని మాధుర్యాన్ని, కుటుంబ జీవనంలోని ఆనందాన్ని ఎంతో అందంగా ఆవిష్కరించిన పాటల్లో "ఏడడుగుల సంబంధం" ఒక అద్భుతమైన గీతం.ఈ పాట "బంగారు బాబు" చిత్రంలోనిది. అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ జంటగా నటించిన ఈ చిత్రానికి వి.బి. రాజేంద్ర ప్రసాద్ దర్శకత్వం వహించారు. సంగీతాన్ని కె.వి. మహదేవన్, సాహిత్యాన్ని ఆచార్య ఆత్రేయ అందించారు. ఈ పాటను ఘంటసాల, పి. సుశీల ఆలపించారు.

బంగారు బాబు చిత్రం 1973లో విడుదలైంది. మీరు సూచించిన విడుదల తేదీ 15 మార్చి 1973గా తీసుకుంటే, ఈ పాటకు 2026 నాటికి 53 సంవత్సరాల సంగీత వారసత్వం ఉంటుంది. అందుబాటులో ఉన్న సంగీత వనరులు కూడా చిత్రాన్ని 1973 సంవత్సరానిదిగానే పేర్కొంటున్నాయి.

పాటలోని ముఖ్యమైన పల్లవి

ఈ పాటలోని ప్రధాన భావాన్ని ప్రతిబింబించే పల్లవి:

య"ఏడడుగుల సంబంధం
ఏనాడో వేసిన బంధం
నిన్ను నన్ను పెనవేసిన బంధం
ఎన్నో జన్మల సంబంధం
ఎన్నెన్నో జన్మల అనుబంధం""

ఈ కొన్ని పదాల్లోనే ఆచార్య ఆత్రేయ గారు వివాహ బంధం యొక్క గొప్పతనాన్ని మొత్తం చెప్పారు.

పాట యొక్క పూర్తి సాహిత్యాన్ని ఇక్కడ ఇవ్వలేను. అయితే పాటలోని ప్రతి చరణం ఏం చెబుతుందో, దాని పూర్తి భావాన్ని వివరంగా చెప్పవచ్చు.

మొదటి చరణం -- ఎదురుచూపుల నుంచి వివాహ బంధం వరకు

మొదటి చరణంలో ప్రేమలో ఉన్న ఇద్దరి మనసుల్లో ఎన్నో భావాలు, ఎన్నో చెప్పాలనుకున్న మాటలు ఉన్నప్పటికీ అవి మాటల్లో పూర్తిగా బయటకు రావని కవి



చెబుతారు.

తొలినాళ్లలో మనసులో మెదిలిన మాటలు, ప్రేమ పెరిగే కొద్దీ బయటపడతాయి. చివరకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆ శుభదినం వస్తుంది.

అంటే పెళ్లి అనేది ఒక్కరోజులో జరిగిపోయే కార్యక్రమం కాదు. దాని వెనుక ఎన్నో రోజుల పరిచయం, ఎదురుచూపు, ప్రేమ, ఆశ, అనురాగం ఉంటాయి.

కాబట్టి ఏడడుగులు వేసిన క్షణం నుంచి ఇద్దరి జీవితాలు ఒకటవుతాయి అనే భావాన్ని ఈ చరణం అందిస్తుంది.

రెండో చరణం -- దాంపత్య జీవితంలోని మాధుర్యం

రెండో చరణంలో భార్యాభర్తల మధ్య పెరుగుతున్న ప్రేమను కవి వివరిస్తారు.

పెళ్లి తర్వాత ఇద్దరూ ఒకరి మనసును మరొకరు అర్థం చేసుకుంటూ, జీవితంలోని సుఖాలను కలిసి అనుభవిస్తూ ముందుకు సాగాలి.

జీవితం ఎప్పుడూ సుఖాలతోనే ఉండదు. ఎండ, వాన రెండింటినీ చూడాలి అన్న భావం ద్వారా జీవితంలోని సుఖదుఃఖాలను భార్యాభర్తలు కలిసి ఎదుర్కోవాలని కవి సూచిస్తున్నారు.

యవ్వనం, ప్రేమ, దాంపత్యం---ఇవన్నీ కాలంతో పాటు మారుతూ ఉంటాయి. కానీ ఒకరినొకరు విడిచిపెట్టకుండా జీవిత ప్రయాణాన్ని కొనసాగించడమే నిజమైన దాంపత్యం.

మూడో చరణం -- భార్యాభర్తల నుంచి అమ్మానాన్నలుగా

ఈ పాటలో అత్యంత హృద్యమైన భాగం మూడో చరణం.

భార్యాభర్తలుగా జీవించిన ఇద్దరూ అనురాగం మరింత పండిన తర్వాత తల్లిదండ్రులుగా మారే మహత్తరమైన దశకు చేరుకుంటారు.

ఇక్కడ కవి ఒక కుటుంబం సంపూర్ణమయ్యే క్షణాన్ని చూపించారు.

ఒక బిడ్డ పుట్టిన తర్వాత తల్లి ప్రేమకు, తండ్రి ఆనందానికి కొత్త అర్థం వస్తుంది. బిడ్డ చిరునవ్వు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేయడానికి సిద్ధపడతారు.

బిడ్డ యొక్క చిన్న నవ్వు ఇంటినంతా ఆనందంతో నింపుతుంది. తల్లి మమత, తండ్రి ప్రేమ కలిసి కుటుంబ జీవితానికి కొత్త వెలుగును తీసుకొస్తాయి.

అందుకే ఈ పాట కేవలం ప్రేమగీతం కాదు; ఇది ఒక సంపూర్ణ కుటుంబ గీతం.

"ఏడడుగుల సంబంధం" అనే మాటలో అంతర్లీన భావం

హిందూ వివాహ సంప్రదాయంలో భార్యాభర్తలు కలిసి వేసే ఏడు అడుగులు అత్యంత పవిత్రమైనవిగా భావిస్తారు.

ఆ ఏడు అడుగులు రెండు వ్యక్తులను మాత్రమే కాదు---రెండు మనసులను, రెండు కుటుంబాలను, రెండు జీవితాలను ఒక బంధంలోకి తీసుకువస్తాయి.

ఆత్రేయ గారు ఈ సంప్రదాయాన్ని కేవలం వివాహ ఘట్టంగా చూడలేదు. దాన్ని జీవితాంతం కొనసాగే అనుబంధంగా మలిచారు."ఏనాడో వేసిన బంధం" అనే భావం ద్వారా ఈ బంధం ఒక్క క్షణంలో ఏర్పడినది కాదని, దాని వెనుక ఉన్న విధి, ప్రేమ, అనుబంధం వంటి భావాలను సూచించారు."ఎన్నో జన్మల సంబంధం" అనే భావం భారతీయ సంస్కృతిలోని జన్మజన్మల బంధం అనే విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.ఘంటసాల -- సుశీల గాత్ర మాధుర్యంఈ పాటకు ఘంటసాల, పి. సుశీల గాత్రం ప్రత్యేకమైన అందాన్ని ఇచ్చింది. ఇద్దరి స్వరాల్లోని మాధుర్యం పాటలోని భార్యాభర్తల అనుబంధానికి మరింత జీవం పోసింది.కె.వి. మహదేవన్ సంగీతం పాటను ఎంతో మృదువుగా, శ్రావ్యంగా తీర్చిదిద్దింది. ఆచార్య ఆత్రేయ పదాలు, మహదేవన్ స్వరాలు, ఘంటసాల--సుశీల గాత్రం కలిసి ఈ పాటను చిరస్మరణీయంగా నిలిపాయి.ఏఎన్నార్ -- వాణిశ్రీ జంటఅక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ జంటకు తెలుగు సినీ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ పాటలో వారి తెరపై కనిపించే అనుబంధం పాటలోని భావానికి మరింత బలం చేకూర్చింది.పాటలో కనిపించే ప్రేమ, దాంపత్యం, కుటుంబ భావాలు ప్రేక్షకులకు సహజమైన కుటుంబ జీవితాన్ని గుర్తు చేస్తాయి.ఈ పాట ఎందుకు ఇప్పటికీ ప్రత్యేకం?1973లో వచ్చిన పాట అయినప్పటికీ దాని భావం నేటికీ పాతబడలేదు.ఎందుకంటే కాలం మారినా---ప్రేమ మారదు.వివాహ బంధం విలువ మారదు.కుటుంబం పట్ల బాధ్యత మారదు.తల్లిదండ్రుల ప్రేమ మారదు.అందుకే "ఏడడుగుల సంబంధం" తరతరాలకు నచ్చే గీతంగా నిలిచింది.ఈ పాటలో ప్రేమ ఉంది.పెళ్లి ఉంది.దాంపత్యం ఉంది.సుఖదుఃఖాల ప్రయాణం ఉంది.తల్లిదండ్రుల ఆనందం ఉంది.అన్నింటికంటే ముఖ్యంగా కుటుంబ బంధం యొక్క గొప్పతనం ఉంది.

**ముగింపు**

"ఏడడుగుల సంబంధం" అనే ఒక్క మాటలోనే ఒక కుటుంబ జీవితం మొత్తం ఇమిడి ఉంది.పెళ్లి రోజు వేసే ఏడు అడుగులు కేవలం ఏడు అడుగులు కావు. అవి జీవితాంతం కలిసి నడవడానికి వేసే అడుగులు. సుఖంలోనూ, దుఃఖంలోనూ, ఆరోగ్యంలోనూ, అనారోగ్యంలోనూ, విజయాల్లోనూ, కష్టాల్లోనూ ఒకరికి ఒకరు తోడుగా ఉండే వాగ్దానానికి ప్రతీక.అందుకే ఆచార్య ఆత్రేయ గారి ఈ గీతం తెలుగు సినీ సంగీత చరిత్రలో ఒక మధురమైన కుటుంబ గీతంగా, దాంపత్య బంధానికి ఒక కవితా రూపంగా చిరస్థాయిగా నిలిచిపోయింది.

చిత్రం: బంగారు బాబు
విడుదల: 15 మార్చి 1973
నటీనటులు: అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ
దర్శకత్వం: వి.బి. రాజేంద్ర ప్రసాద్
సంగీతం: కె.వి. మహదేవన్
సాహిత్యం: ఆచార్య ఆత్రేయ
గానం: ఘంటసాల, పి. సుశీల

# లోకం పోకడ

లోకం ఎప్పుడూ ఒకేలా ఉండదు.అవసరం ఉన్నప్పుడు దగ్గరవారు కొందరు, అవసరం తీరిన తర్వాత దూరమవుతారు.మన మంచిని చూసి సంతోషించేవారు కొద్దిమంది; మన ఎదుగుదలను చూసి అసూయపడేవారు మరికొందరు.అందుకే లోకం మాటలను కాదు... మన మనసాక్షిని నమ్ముకుని ముందుకు సాగాలి.

# గుడ్లవల్లేరులో మదర్ థెరిసా జయంతి వేడుకలు...


లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో మంగళవారం మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన



లయన్స్ ప్రతినిధులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులతో పాటు వంద మంది గర్భిణీ మహిళలకు బ్రెడ్ , బిస్కెట్లు పంపిణీ చేశారు. అడుసుమిల్లి వెంకట రమణారావు ఆర్థికసాయంతో నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ చైర్మన్ కల్యాణపు నవాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు చౌదరి, సెక్రటరీ విశ్వేశ్వరరావు, కోశాధికారి కొండయ్య, జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు శుభారావు, బాలాజీ, సుధాకర్, పరంధామయ్య, రామారావు, పెరుమాళ్లు, రాజా, చిట్టిబాబు, సత్తిరాజులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వెంకటరాజు.

ద్వారకాతిరుమల మండలంలోని తిమ్మాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు కుమార్తె వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వేడుకకు గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ



ఏపూరి దాలయ్య, నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గంటవారిగూడెం పార్టీ అధ్యక్షులు సతీష్, క్లస్టర్ ఇంచార్జి పాకలపాటి మధు, నాదెళ్ల వెంకటేశ్వరరావు, కొయ్యలమూడి రాంబాబు, కానుమిల్లి విష్ణు, పెండ్లి ప్రకాష్, బోట్ల సాయి తదితరులు పాల్గొని వధూవరులను దీవించారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ఆగస్ట్ 27, 2026

www.trinetnews.com

## అందమైన జ్ఞాపకం



కోరుకున్నది రాదు,
అనుకున్నది
జరగదు,
నచ్చింది మనతో
ఉండదు,
ఉన్నది మనకు
నచ్చదు.
కాలం తన దారిలో
సాగుతుంది,
మనిషి తన కోరికలతో పరుగెడతాడు,
కానీ విధి తన నిర్ణయమే రాస్తుంది,
మన ఆశలకు అది తలవంచదు.
దొరకనిదాని కోసం బాధపడుతూ,
దొరికినదాని విలువ మరిచిపోతాం,
వెళ్లిపోయినదాని కోసం ఏడుస్తూ,
వచ్చిన అవకాశాన్ని కోల్పోతాం.
జీవితం మనకు నచ్చినట్టు ఉండదు,
కానీ మనల్ని మార్చేలా ఉంటుంది,
కొన్ని ఓటములు గుణపాఠాలవుతాయి,
కొన్ని కన్నీళ్లు బలాన్నిస్తాయి.
కొన్ని దూరాలు మన మంచికే,
కొన్ని విడిపోవడాలు అవసరమే,
కొన్ని ఆలస్యాలు అర్థవంతమే,
కొన్ని నిరాకరణలు రక్షణలే.
అందుకే జరిగినదంతా శాపం కాదు,
జరగనిదంతా నష్టమూ కాదు,
మనకు అర్థం కాని క్షణాల్లో కూడా,
జీవితం మన కోసం ఏదో రాస్తూనే
ఉంటుంది.
ఏది జరిగినా సరే,
"అంతా మన మంచికే" అనుకుంటే,
బాధ కూడా ఓ పాఠమై మారుతుంది,
జీవితం మాత్రం ఓ అందమైన
ప్రయాణమవుతుంది.

**రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

## రైతాంగ సాయుధ పోరాటం జరిగిన నేల. .

రాజాకార్ల దురాగతాలపై
భూస్వాముల అరాచకాలపై ఎర్ర జెండా
ఎగిరిన నేల. .ఆ వ్యూహాలే ప్రజల్ని
బతికిస్తాయనిస్వాతంత్రం వచ్చిన్నా
వీరులుతుపాకీ వీడలేదు..ప్రజాద్రోహులంతా
ప్రజాస్వామ్యం తోలు కప్పుకుని శాంతి
మంత్రం జపిస్తున్నారనివిప్లవ శం ఖాలు
పూరించారు..గ్లోబల్ విలేజేలోపోరు బాట
మార్చుకుంది..నేతలంతా అధికార
వ్యూహాలతో రోజూ యుద్ధమే..పొడుస్తున్న
పొద్దుపై సాగే పోరు తెలంగాణ అని గర్జించిన
గాయకుడినిఒకరు యోధుడంటే.మరొకడు
విప్లకారుడని అంటుండు..ప్రజలేమోఆయన
పాటల్ని గుండెలకు హత్తుకునిస్ఫూర్తి
గీతమవుతున్నరు!!

**-తంగెళ్లపల్లి కనకా చారి**
**8790874028**

## ఊరించే మాటలు చూపులు కాదని



రెండు రూకలకోసం
గుంపుల వెంట
ఎడతెగని పరుగు!
నిశ్శబ్దంగా
పహారాకాస్తున్న
బలగాలు
ఒక్కసారిగా బాణాలు
ఎక్కు పెట్టాయి!
సమూహాల పేరు చెప్పి నేతలు..
కీర్తి కిరీటాలు పెడతామంటూ
పహారా కా స్తున్న సే న లు!!
ఆత్మ ఒక్కటే..ముఖాలు ఒక్కటే!
చేసే గాయాలు ఒక్కటే !!!
ఊహల మబ్బుల నుండి
రాలే వెలుతురు చినుకులు
ముత్యపు చిప్పలో పడిందిలేదు!
ఒంటినిండా రక్తం చేసి
ఆగ్రహంతో ఊగి
వారు చీకటిలో మాయమవుతారు!
కలలు దేహాన్ని తేలిక చేసి
తెల్లారగానే
దిగులు సుడులు తిరుగురుంది!
ఇలాగే
ఎప్పుడూనూ! –
తం గె ళ్ల ప ల్లి
క న కా చారి
హైదరాబాద్

# నేపాల్‌ను వణికించిన భారీ ఆకస్మిక వరదలు

**భోటేకోషి నది ఉగ్రరూపం.. గ్రామాలు, రహదారులు, వంతెనలు కొట్టుకుపోయిన విషాదం**




**ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026**

కాఠ్మాండు: నేపాల్‌లో భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. చైనా–నేపాల్ సరిహద్దుకు సమీపంలోని పర్వత ప్రాంతాల్లో భోటేకోషి నది ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చడంతో అనేక గ్రామాలు నీట మునిగాయి. ఇళ్లు, వాహనాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. తాజా అధికారిక సమాచారం ప్రకారం కనీసం తొమ్మిది మంది మృతి చెందినట్లు నివేదికలు వెల్లడించాయి.

ఈ విపత్తు ముఖ్యంగా రాసువా జిల్లాలోని స్యాప్రుబేసి, టిమురే ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. భోటేకోషి నది పరివాహక ప్రాంతాల్లో ఒక్కసారిగా వరద నీరు పెరగడంతో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నదీ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

**భారీగా పెరిగిన గల్లంతైన వారి సంఖ్య**

వరదల్లో వందలాది మంది గల్లంతైనట్లు సమాచారం. నేపాల్ పర్యాటక రంగానికి చెందిన ప్రాథమిక వివరాల ప్రకారం 384 మంది పర్యాటకులు గల్లంతైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వీరిలో భారత్, అమెరికా, బ్రిటన్, మలేషియా తదితర దేశాలకు చెందిన విదేశీయులు కూడా ఉన్నారు. గల్లంతైన వారి సంఖ్యపై అధికారిక ధృవీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

భారతీయుల విషయానికి వస్తే 100 మందికి పైగా గల్లంతైనట్లు కొన్ని నివేదికలు వెల్లడించాయి. అయితే సహాయక చర్యలు కొనసాగుతున్నందున ఈ సంఖ్యలో మార్పులు ఉండే అవకాశం ఉంది. అందువల్ల తుది గణాంకాలు అధికారికంగా వెలువడే వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

**వంతెనలు, రహదారులకు భారీ నష్టం**

వరద ఉద్ధృతికి అనేక వంతెనలు, రహదారులు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో వంతెనలు పూర్తిగా కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రహదారులపై మట్టి, రాళ్లు, చెట్లు పేరుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది.నదీ ప్రవాహం ఉగ్రంగా ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో హెలికాప్టర్లు సైతం సురక్షితంగా దిగలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో గల్లంతైన వారిని గుర్తించడం, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం సవాలుగా మారింది.

**విద్యుత్ ప్రాజెక్టులకు దెబ్బ**

నేపాల్‌లో జలవిద్యుత్ రంగానికి కూడా ఈ వరద భారీ నష్టాన్ని కలిగించింది. విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలకు సంబంధించిన పలు సదుపాయాలు దెబ్బతిన్నాయి. సుమారు 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం పడినట్లు నేపాల్ విద్యుత్ అధికారులు తెలిపారు.

నేపాల్ ఆర్థిక వ్యవస్థలో జలవిద్యుత్ రంగం కీలకమైనది. అందువల్ల విద్యుత్ ప్రాజెక్టులకు జరిగిన నష్టం పునరుద్ధరణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సహాయక చర్యల్లో నేపాల్ సైన్యం**

విపత్తు నేపథ్యంలో నేపాల్ సైన్యం, పోలీసులు, సాయుధ పోలీసు దళాలు రంగంలోకి దిగాయి. హెలికాప్టర్లను ఉపయోగిస్తూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించడం, ఆహారం మరియు అత్యవసర సామగ్రిని అందించడం, ప్రమాదకర ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నానికి కనీసం 25 మందిని రక్షించినట్లు నేపాల్ సైన్యం తెలిపింది.

అయితే కొండ ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, దెబ్బతిన్న రహదారులు, ఉధృతమైన నదీ ప్రవాహం కారణంగా సహాయక చర్యలకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి.

**వరదకు కారణం ఏమిటి?**

ఈ ఆకస్మిక వరదకు ఖచ్చితమైన కారణంపై అధికారులు ఇంకా పూర్తిస్థాయి నిర్ధారణకు రాలేదు. అయితే పర్వత ప్రాంతంలో మంచు, రాళ్ల కొండచరియలు కదిలి నది ప్రవాహాన్ని కొంతకాలం అడ్డుకోవడం, ఆ తర్వాత ఒక్కసారిగా నీరు విడుదల కావడం వల్ల భారీ వరద సంభవించి ఉండవచ్చని నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

హిమాలయ ప్రాంతాల్లో వాతావరణ మార్పులు, మంచు కరుగుదల, భారీ వర్షాలు, కొండచరియలు వంటి కారణాలు ఆకస్మిక వరదల ప్రమాదాన్ని పెంచుతున్నాయి. అందువల్ల పర్వత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

**చైనా సరిహద్దులోనూ తీవ్ర ప్రభావం**

వరద ప్రభావం నేపాల్‌కే పరిమితం కాలేదు. చైనా వైపు టిబెట్ ప్రాంతంలోని గ్యిరాంగ్ సరిహద్దు వాణిజ్య కేంద్రం వద్ద కూడా కొండచరియలు, వరదల కారణంగా భారీ నష్టం జరిగినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. అక్కడ కూడా పలువురు గల్లంతైనట్లు, భారీగా ప్రాణ నష్టం జరిగి ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనతో నేపాల్–చైనా మధ్య సరిహద్దు రాకపోకలు, వాణిజ్య మార్గాలు కూడా ప్రభావితమయ్యాయి.

**అప్రమత్తమైన పొరుగు ప్రాంతాలు**

వరద నీరు దిగువ ప్రాంతాలకు చేరే అవకాశం ఉండటంతో నదీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తత ప్రకటించారు. భోటేకోషి, త్రిశూలి, నారాయణి నదుల పరివాహక ప్రాంతాల్లో ప్రజలు నదీ తీరాలకు వెళ్లవద్దని, పరిస్థితిని నిరంతరం గమనించాలని సూచించారు.

నేపాల్‌లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే రుతుపవన కాలంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం సాధారణమే అయినప్పటికీ, ఈసారి సంభవించిన ఆకస్మిక వరద తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఏడాది రుతుపవన విపత్తుల్లో వరదలు, కొండచరియలు, పిడుగుపాట్ల కారణంగా పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం నమోదైంది.

**పునరావాసమే ఇప్పుడు ప్రధాన సవాలు**

ప్రస్తుతం గల్లంతైన వారిని గుర్తించడం, ప్రాణాలతో ఉన్న వారిని రక్షించడం ప్రభుత్వానికి అత్యంత ప్రధాన లక్ష్యంగా మారింది. ఆ తర్వాత దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పునరుద్ధరించాల్సి ఉంటుంది.నేపాల్ ప్రభుత్వం అన్ని విభాగాలను సమన్వయం చేసి సహాయక చర్యలను వేగవంతం చేస్తోంది. మృతుల కుటుంబాలకు అండగా నిలవడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, గల్లంతైన విదేశీయుల వివరాలను ఆయా దేశాల అధికారులతో సమన్వయం చేయడం కూడా కీలకంగా మారింది.ప్రకృతి విపత్తులు పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు హెచ్చరికలు, శాస్త్రీయ పర్యవేక్షణ, నదీ ప్రవాహాల నిరంతర పరిశీలన, ప్రమాద ప్రాంతాల్లో ప్రజల తరలింపు వంటి చర్యల ద్వారా ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. నేపాల్‌లో జరిగిన ఈ ఘోర వరద మరోసారి హిమాలయ ప్రాంతాల్లో విపత్తు నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది.

# భట్టి విక్రమార్కతో రాజగోపాల్ రెడ్డి, కొండా మురళి భేటీ

**కాంగ్రెస్‌లో తాజా పరిణామాలపై కీలక చర్చలు**



**ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026**

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొండా మురళి భేటీ కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గతంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశాలు, నాయకుల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం.ఇటీవల తెలంగాణ కాంగ్రెస్‌లో కొందరు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు బహిరంగంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ కుటుంబానికి సంబంధించిన రాజకీయ పరిణామాలు, ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు, వాటిపై పార్టీ క్రమశిక్షణ కమిటీ స్పందించిన తీరు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామాల మధ్య కొండా మురళి, రాజగోపాల్ రెడ్డి కలిసి డిప్యూటీ సీఎంతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**సుస్మిత వ్యాఖ్యలపై చర్చ**

కొండా మురళి ఇప్పటికే తన కుమార్తె సుస్మితకు తన అభిప్రాయాలను స్వతంత్రంగా వ్యక్తం చేసే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని, వాటికి తనను బాధ్యుడిగా చూడటం సరికాదని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని కూడా స్పష్టత ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత పరిణామాలపై భట్టి విక్రమార్కతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది.కాంగ్రెస్‌లో పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశాలు ఇప్పుడు మరింత ప్రాధాన్యత పొందుతున్నాయి. నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒకవైపు, పార్టీ నిర్ణయాలు మరియు క్రమశిక్షణను పాటించడం మరోవైపు ఉండటంతో ఈ రెండింటి మధ్య సమతుల్యత ఎలా సాధించాలనే అంశం చర్చకు వస్తోంది.

**రాజగోపాల్ రెడ్డి అంశం కూడా కీలకమే**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొంతకాలంగా ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలు, తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై బహిరంగంగా తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఆయన వ్యాఖ్యలపై కూడా పార్టీ క్రమశిక్షణ కమిటీ దృష్టి సారించినట్లు కమిటీ చైర్మన్ మల్లు రవి ఇటీవల వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డి, కొండా మురళి ఇద్దరూ ఒకే సమయంలో భట్టి విక్రమార్కను కలవడం కాంగ్రెస్‌లోని ప్రస్తుత పరిస్థితులపై విస్తృత చర్చకు అవకాశం కల్పించింది. అయితే భేటీలో ఏ అంశాలపై ఎంత మేరకు చర్చ జరిగిందనే విషయంపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

**అధిష్ఠానం దృష్టి**

కొండా సురేఖకు సంబంధించిన వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే పరిస్థితిని సమీక్షిస్తోంది. పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తదితరులు పరిస్థితిపై చర్చించినట్లు సమాచారం.ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను రాజగోపాల్ రెడ్డి, కొండా మురళి కలవడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టీ అంతర్గత సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలా? లేక క్రమశిక్షణ చర్యల ద్వారా నియంత్రించాలా? అనే అంశం కూడా కాంగ్రెస్‌లో చర్చకు వస్తోంది.

**చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమా?**

కాంగ్రెస్ వంటి పెద్ద రాజకీయ పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమే. అయితే అవి బహిరంగ వివాదాలుగా మారకుండా పార్టీ నాయకత్వం సమన్వయంతో పరిష్కరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకుల మధ్య నేరుగా చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించడం ద్వారా పార్టీ ఐక్యతను కాపాడుకోవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మరోవైపు, పార్టీ నిర్ణయాలను బహిరంగంగా ప్రశ్నించే విషయంలో క్రమశిక్షణకు సంబంధించిన స్పష్టమైన ప్రమాణాలు ఉండాలని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు. ఒకే విధమైన పరిస్థితుల్లో ఒకే విధమైన చర్యలు తీసుకోవడం ద్వారా పార్టీ నాయకత్వంపై నమ్మకం పెరుగుతుందని వారు అంటున్నారు.

**రాజకీయంగా కీలక మలుపు**

భట్టి విక్రమార్కతో రాజగోపాల్ రెడ్డి, కొండా మురళి భేటీ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌లోని తాజా పరిణామాలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత విభేదాలకు ఏదైనా పరిష్కార మార్గం కనిపిస్తుందా? నాయకుల మధ్య నెలకొన్న అసంతృప్తిని అధిష్ఠానం ఎలా చక్కదిద్దుతుంది? అనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం కాంగ్రెస్ నాయకత్వం ముందు పార్టీ ఐక్యతను కాపాడుకోవడం, క్రమశిక్షణను అమలు చేయడం, సీనియర్ నాయకుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం అనే మూడు అంశాలు కీలకంగా మారాయి. ఈ పరిణామాలపై రాబోయే రోజుల్లో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఏపీ మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై కీలక చర్చ



**ట్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026**

అమరావతి: బీసీల సంక్షేమం, రిజర్వేషన్ల అంశంపై ప్రత్యేక దృష్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై మంత్రివర్గం సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది.బీసీలకు రిజర్వేషన్ల అమలులో ఎదురవుతున్న సమస్యలు, చట్టపరమైన అంశాలు, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల్లో సామాజిక న్యాయం వంటి పలు అంశాలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ పరిమితులు, న్యాయస్థానాల తీర్పులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం**

రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే అంశానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు అవసరమైన చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం.గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ద్వారా స్థానిక పాలనలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చనే అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలుస్తోంది.

**చట్టపరమైన అంశాలపై దృష్టి**

రిజర్వేషన్ల అంశం సున్నితమైనదే కాకుండా చట్టపరంగా కూడా అత్యంత కీలకమైనది. అందువల్ల ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రాజ్యాంగ నిబంధనలు, న్యాయస్థానాల మార్గదర్శకాలు, గత తీర్పులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ముందుకు వెళ్లాల్సి ఉంటుంది.బీసీలకు రిజర్వేషన్లు పెంచడం లేదా కొత్త విధానాన్ని అమలు చేయడం వంటి అంశాల్లో అవసరమైన అధ్యయనం, గణాంకాల సేకరణ, చట్టపరమైన సలహాలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రివర్గ సమావేశంలో సూచనలు వచ్చినట్లు సమాచారం.

**సామాజిక న్యాయమే లక్ష్యం**

రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు స్పష్టం చేశారు. బీసీల అభివృద్ధికి విద్య, ఉపాధి, వ్యాపారం, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం వంటి రంగాల్లో కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.రిజర్వేషన్లు కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికి మాత్రమే పరిమితం కాకుండా బీసీ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధానాలతో అనుసంధానం కావాలని బీసీ వర్గాల నుంచి కూడా డిమాండ్లు వస్తున్నాయి.

**బీసీ వర్గాల్లో ఆసక్తి**

మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు రావడంతో రాష్ట్రంలోని బీసీ సంఘాలు, ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం తమ రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతుందని బీసీ వర్గాలు భావిస్తున్నాయి.

అయితే రిజర్వేషన్లపై తుది నిర్ణయం తీసుకునే ముందు సమగ్రంగా అధ్యయనం చేసి, చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

**తదుపరి చర్యలపై ఉత్కంఠ**

మంత్రివర్గ సమావేశంలో జరిగిన చర్చల అనంతరం సంబంధిత శాఖలు ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేస్తాయి? ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుంది? అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి అడుగు సామాజికంగా, రాజకీయంగా ప్రాధాన్యత కలిగినదే. అందువల్ల అన్ని వర్గాల ప్రయోజనాలను సమన్వయం చేస్తూ, రాజ్యాంగబద్ధమైన విధానంలో ముందుకు వెళ్లడం కీలకంగా మారింది. బీసీలకు న్యాయం చేయడంతో పాటు రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన చట్టపరమైన సవాళ్లను అధిగమించే విధంగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తే, అది రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధనకు ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచే అవకాశం ఉంది.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో హీరాధి సి.సి., రాజు క్రికెట్ అకాడమీ జట్లు తలపడ్డాయి.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 26:**



శివ ఆదిత్య దాస్ గుప్తా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో హీరాధి సి.సి. 176 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హీరాధి సి.సి. 33 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. శివ ఆదిత్య దాస్ గుప్తా 66 బంతుల్లో 23 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 118 పరుగులు చేయగా, రిషి రాథోడ్ రామావత్ 71 బంతుల్లో 8 ఫోర్లతో 55 పరుగులు, అక్షజ్ గౌడి 20 బంతుల్లో 6 ఫోర్లతో 34 పరుగులు చేశారు. 260 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన రాజు క్రికెట్ అకాడమీ 33 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 83 పరుగులు మాత్రమే చేసింది. అక్షజ్ గౌడి 6 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా, శివ ఆదిత్య దాస్ గుప్తా 5 ఓవర్లలో 11 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశారు.హీరాధి క్రికెట్ క్లబ్ కార్యదర్శి శ్రీ మహేందర్ గౌడ్ జట్టు సమష్టి కృషిని అభినందిస్తూ, ఆటగాళ్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# నీలి ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని నివారించాలి -- - జూట్ బ్యాగులతో అవగాహన

త్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
సిద్దిపేట రీజియన్ పరిధిలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని లయన్ అన్నెం కోటిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, వాటి వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

ఈ మేరకు సిద్దిపేట రీజియన్ చైర్‌పర్సన్ లయన్ జిల్లా రమేష్ గారిని, సంబంధిత జోన్ చైర్‌పర్సన్ గారిని లయన్ అన్నెం కోటిరెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.



**ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు**

ప్రస్తుత కాలంలో మార్కెట్లలో, కిరాణా దుకాణాల్లో, కూరగాయల మార్కెట్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల వినియోగం విపరీతంగా పెరిగిందని లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లు భూమిలో సులభంగా కలిసిపోకపోవడం వల్ల పర్యావరణంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతున్నాయని అన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో, చెరువుల్లో, నదుల్లో చేరడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటమే కాకుండా జల కాలుష్యానికి కారణమవుతున్నాయని తెలిపారు. పశువులు, ఇతర జంతువులు ఆహారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకోవడం వల్ల వాటి ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కూడా హానికరమైన పొగ, విషపూరిత పదార్థాలు వాతావరణంలోకి చేరి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్లాస్టిక్ సమస్యను కేవలం ప్రభుత్వ సమస్యగా కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు.

**గుడ్డ సంచుల వినియోగం అలవాటుగా మారాలి**

ప్రజలు మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ఇంటి నుంచే గుడ్డ సంచులను తీసుకెళ్లే అలవాటును పెంపొందించుకోవాలని లయన్ అన్నెం కోటిరెడ్డి సూచించారు. ఒకసారి ఉపయోగించి పారేసే ప్లాస్టిక్ సంచులకు బదులుగా పదేపదే ఉపయోగించగల గుడ్డ, జూట్ సంచులను వినియోగించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

“బజారుకు వెళ్లేటప్పుడు సంచి కొనుక్కోవడం కాకుండా ఇంటి నుంచే గుడ్డ సంచిని తీసుకెళ్లడం మన నిత్య జీవితంలో ఒక మంచి అలవాటుగా మారాలి” అని ఆయన సూచించారు. చిన్న మార్పులు సమాజంలో పెద్ద మార్పులకు దారితీస్తాయని, ప్రతి కుటుంబం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

**లయన్స్ క్లబ్‌ల ద్వారా విస్తృత అవగాహన**

సిద్దిపేట రీజియన్ పరిధిలో ఉన్న అన్ని లయన్స్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని లయన్ అన్నెం కోటిరెడ్డి కోరారు. ప్రతి క్లబ్ తన పరిధిలోని ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్‌లు ఎప్పటినుంచో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, అదే స్ఫూర్తితో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, మార్కెట్లు, నివాస ప్రాంతాలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో మంచి మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.

**ఉచితంగా జూట్ బ్యాగుల పంపిణీ**

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించేందుకు సిద్దిపేట రీజియన్ చైర్‌పర్సన్ లయన్ జిల్లా రమేష్ గారికి, జోన్ చైర్‌పర్సన్ గారికి కొన్ని జూట్ బ్యాగులను ఉచితంగా అందజేశారు. పర్యావరణ హితమైన జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

జూట్ బ్యాగులను ప్రజల్లో విస్తృతంగా ఉపయోగించేలా చేయడం ద్వారా ప్లాస్టిక్ సంచులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని అన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం**

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం ఒక్కరోజులో సాధ్యమయ్యే కార్యక్రమం కాదని, నిరంతర అవగాహనతోనే సాధ్యమవుతుందని లయన్ అన్నెం కోటిరెడ్డి అన్నారు. ప్రభుత్వం నిబంధనలు రూపొందించడం ఎంత ముఖ్యమో, ప్రజలు వాటిని పాటించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి గారు పాల్గొన్నారు. క్యాబినెట్ సెక్రటరీ శ్రీ రామ్మోహన్ సౌభాగ్య గారు, లయన్ మర్రి ప్రవీణ్ కుమార్ గారు, లయన్ మనోహర్ గారు తదితరులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడటం అంటే భవిష్యత్ తరాల జీవనాన్ని కాపాడటమేనని, అందుకే ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ఉద్యమం ప్రారంభం కావాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. “ప్లాస్టిక్‌కు నో చెప్పండి.. గుడ్డ, జూట్ సంచులను ఉపయోగించండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి” అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# తమిళనాడులో ఏసీ ఎలక్ట్రిక్ బస్సులకు సీఎం విజయ్ పచ్చజెండా

త్రై నెట్ న్యూస్ హైదరాబాద్ 26వ ఆగస్టు 2026
చెన్నై: తమిళనాడు ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కొత్త బస్సు సర్వీసులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. చెన్నైలోని సచివాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 250 కొత్త బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటిలో 130 తక్కువ ఎత్తు కలిగిన ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు కాగా, మిగిలిన 120 సాధారణ కొత్త బస్సులు వివిధ రాష్ట్ర రవాణా సంస్థలకు కేటాయించారు.

ఈ కొత్త బస్సుల ద్వారా ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పర్యావరణహితమైన ప్రజా రవాణా సదుపాయం అందుబాటులోకి రానుంది. చెన్నై మహానగర రవాణా సంస్థ కోసం ప్రవేశపెట్టిన 130 ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు తక్కువ ఎత్తుతో రూపొందించబడినందున వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సులభంగా బస్సుల్లోకి ఎక్కి దిగే అవకాశం ఉంటుంది. విద్యుత్తుతో నడిచే ఈ బస్సుల ద్వారా నగరంలో వాయు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.



కొత్త బస్సుల కొనుగోలుకు మొత్తం సుమారు రూ.290 కోట్లకు పైగా వ్యయం చేశారు. ఇందులో 130 ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు చెన్నై నగర ప్రజల కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వం ఇప్పటికే చెన్నైలో విద్యుత్ బస్సుల వినియోగాన్ని విస్తరిస్తుండగా, ఈ కొత్త ఏసీ బస్సుల ప్రవేశం ప్రజా రవాణా రంగంలో మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

భవిష్యత్తులో తమిళనాడులో కొత్తగా కొనుగోలు చేసే ప్రభుత్వ బస్సుల్లో ఏసీ బస్సులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజా రవాణా సేవలను మరింత నాణ్యంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా రవాణా శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది.

చెన్నైలో విమానాశ్రయం, ఐటీ కారిడార్, కిలాంబాక్కం, కోయంబేడు వంటి ప్రధాన ప్రాంతాలను అనుసంధానించే మార్గాల్లో కూడా కొత్త ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను నడపనున్నారు. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రయాణికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించడంలో కూడా ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

తమిళనాడు ప్రజా రవాణా రంగంలో ఆధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. సీఎం విజయ్ పచ్చజెండా ఊపి ప్రారంభించిన ఈ కొత్త ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు చెన్నై నగర రవాణా వ్యవస్థకు కొత్త రూపాన్ని ఇవ్వనున్నాయి.

# సమీపిస్తున్న మహా పుష్కరాలు..ప్రారంభం కాని గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులు

**భక్తుల్లో పెరుగుతున్న ఆందోళనలు**

త్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నరసాపురంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంతో స్థానికుల్లో, భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర నలుమూలల నుంచి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ముందస్తు ఏర్పాట్లు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, ప్రొటెక్షన్ గ్రిల్స్ మరమ్మతులు,



పారిశుద్ధ్య చర్యలు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు, భక్తుల రాకపోకలకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. అయితే పనులు ప్రారంభం కాకపోవడంతో పుష్కరాల సమయానికి ఏర్పాట్లు పూర్తవుతాయా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

చివరి నిమిషంలో పనులు ప్రారంభిస్తే హడావుడి ఏర్పాట్లతో నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమన్వయంతో కార్యాచరణ రూపొందించి పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నారు. గోదావరి పుష్కరాలకు నరసాపురం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: ఎస్సై శ్రీను నాయక్

త్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
దేశాభివృద్ధి యువతతోనే సాధ్యమని, యువకులు ఎలాంటి చెడు వ్యసనాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదని ఎస్సై ఎల్.శ్రీను నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి జాలిమూడి గ్రామ సచివాలయంలో నిర్వహించిన ‘పల్లెనిద్ర’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక యువతతో మాట్లాడుతూ నేరాల్లో చిక్కుకుని కేసులు నమోదైతే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలతో పాటు విదేశాలకు వెళ్లే



అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ సరైన దిశా నిర్దేశం చేయాలన్నారు. డిజిటల్ యుగంలో గుర్తుతెలియని లింకులు, మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో పేకాట, సారా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు రమేష్, శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొగల్తూరులో నియోజకవర్గ స్థాయి పీ.జీ.ఆర్.ఎస్. కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు



చేస్తున్న “ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు” కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గం స్థాయిలో 2వ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఆగస్టు 28వ తేదీ (శుక్రవారం ) మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మున్సిపల్, మండల స్థాయి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరులో వైభవంగా మిలాద్-ఉన్-నబీ

- నగర ప్రగతి, సమాజ శాంతి కోసం ప్రత్యేక దుఆలు
- మంత్రి పొంగూరు నారాయణ ఆయురారోగ్యాల కోసం మసీదులు, నివాసాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- అమరావతికి బాటలు.. మంత్రి నారాయణ కి ముస్లిం నాయకుల నిండు మనసుతో ఆశీస్సులు
- మిలాద్-ఉన్-నబీకి నెల్లూరు సిద్ధం..మంత్రి నారాయణ ఆదేశాలతో విద్యుత్ కాంతులు, పటిష్ట పారిశుద్ధ్యం
- మంత్రికి ముస్లిం సోదరుల ప్రత్యేక అభినందనలు, దైవప్రార్థనలు



త్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
నెల్లూరు నగరవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం మరియు పరస్పర సామరస్యం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు మసీదులతో పాటు అనేక నివాసాల్లోనూ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ప్రత్యేక నమాజ్‌లు, దుఆలు నిర్వహించారు. సమాజ శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకుంటూ విభిన్న ప్రాంతాల నుండి ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.?ఈ శుభసందర్భంగా ముస్లిం నాయకులు మరియు ప్రజలు రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ గారిపై తమ ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. 42వ డివిజన్ అమినియా మసీదులో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి నారాయణ గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నివాసాల్లోనూ, మసీదుల్లోనూ ప్రత్యేకంగా దైవప్రార్థనలు చేశారు.?కూటమి ప్రభుత్వ హయాంలో మంత్రి నారాయణ  ప్రత్యక్ష ఆదేశాలతో వేడుకల కోసం నగరంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యుత్తమ ఏర్పాట్లు చేశారు. మసీదుల పరిసరాలు, ప్రధాన వీధుల్లో ఎన్నడూ లేని విధంగా అత్యద్భుతమైన విద్యుత్ దీపాల అలంకరణలు (లైటింగ్స్) ఏర్పాటు చేసి పండుగ శోభను రెట్టింపు చేశారు.?అలాగే మసీదుల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను అసాధారణ రీతిలో మెరుగుపరిచి, పరిసరాలన్నీ అత్యంత పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంపై ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. వినూత్న ప్రజా సంక్షేమ పథకాల ద్వారా నెల్లూరు నగరాన్ని ఆధునిక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు మంత్రిగారు చేస్తున్న కృషిని కొనియాడారు.?దీంతో పాటు, రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిలబెట్టేందుకు మంత్రి నారాయణ  చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను, విజన్‌ను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ నిండు మనసుతో ఆశీస్సులు అందజేశారు..ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ కార్పొరేటర్ కరీముల్లా భాయ్,?అధ్యక్షుడు ఖలీల్ భాయ్,మైనారిటీ కార్యదర్శి కాలేషా భాయ్,?యూత్ అధ్యక్షుడు నయీమ్,?డివిజన్ కోఆర్డినేటర్ ఉమర్,
ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ హుస్సేన్,?నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు రీహానా భాను, మైనారిటీ ప్రధాన కార్యదర్శి మునజ్జా తదితరులు పాల్గొన్నారు.

# .నేవీ డిపో నిర్మాణంతో సారవంతమైన భూములకు ముప్పు



త్రై నెట్ న్యూస్26వ ఆగస్టు 2026
నేవీ ఆయుధ డిపో నిర్మాణం మాకు వద్దు అంటూ ఆ ప్రాంత రైతులు వినూత్న నిరసన తెలియజేశారు ప్రతి రైతు పొలంలో ఆయుధం డిపో మాకు వద్దంటూ నిరసన తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు మూడు పంటలు పండే సారవంతమైన భూములను ఇచ్చి తమ బ్రతుకు తెరువును పాడు చేసుకోలేమని కంతతడి పెట్టారు కొంతమంది కావాలనే దురుద్దేశంతో మంగపతి దేవి పేట బోడిగూడెం బర్కేట్ నగరం ఓట్లగూడెం రేకులు కుంట గ్రామాలకు చెందిన రైతులు ముక్తకంఠంతో వాపోయారు వారికి మద్దతుగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బొగ్గవరపు బాబురావు సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు కావాలనే దురుద్దేశం పూర్వకంతో ఇక్కడ నేవీ డిపో నిర్మాణం చేపట్టాలని కోరుకున్నారని అది పూర్తి విరుద్ధమని వ్యవసాయమే జీవనాధారంగా పెట్టుకుని జీవిస్తున్న రైతులు పొట్ట కొట్టి వారి ఉసురు పోసుకోవద్దని ఆయన వాపోయారు తరతరాలుగా తమ వారసత్వం ప్రకారం వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతులకు మేలు చేయాలని అందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే ఈ ఆది డిపో నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని బాబురావు కోరారు ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి భాస్కరరావు ఎడ్లపల్లి సూర్య సంద్రం సొంగ బుచ్చయ్య తీగల దుర్గారావు ఎడ్లపల్లి బాబురావు యడ్లపల్లి ఏసోబు కానూరు శ్రీను కానూరు రాజు కే సత్యనారాయణ తానికి పెద్ద లక్ష్మి యడ్లపల్లి వెంకటలక్ష్మి దుర్గమ్మ మరియమ్మ యేసురత్నం కళ్యాణి మాణిక్యం అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులు గిరిజనుల ఆరాధ్య దైవం గ్రామ దేవకు బోనాలు.

**పోలవరం జిల్లా. ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
రంపచోడవరంనియోజకవర్గం దేవిపట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పోతవరం గ్రామంలో బోనాల పండుగ అంగరంగవైభవంగా,అత్యంత భక్తి శ్రద్దలతో జరిగింది.ఆదివాసుల గిరిజనుల గ్రామదేవత శ్రీ బాపనమ్మ తల్లికి మహిళలు భక్తితో బోనాలు సమర్పించి,మొక్కులు తీర్చుకున్నారు.డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, భక్తుల కోలాహలంతోగ్రామమంతా,ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.భక్తి శ్రద్దలతో నైవెద్యాలు మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో,అందంగా అలంకరించిన ఘటాలు (బోనాలను) తల పై మోస్తూ...ఆలయానికి చేరుకున్నారు.గ్రామ రక్షణ కోసం గ్రామ దేవతకు శ్రీ బాపన్నమ్మ తల్లికి పాలు,బెల్లం,అన్నంతో వండిన బోనాన్ని



నైవేద్యంగాసమర్పించారు.పోతురాజులవిన్యాసాలు,డప్పు,చప్పుళ్లకుఅనుగుణంగా శివసత్తుల పూనకాలు,పోతురాజుల భీకర నృత్యాలు భక్తులను ఎంతగానోఆకట్టుకున్నాయి. కుండలనుపసుపు, కుంకుమ,వేప ఆకుల చిన్న దీపంతోఅలంకరిస్తారు. మహిళలు ఆ బోనాల కుండలను తమ తల పై మూసుకుంటూ,డబ్బు వాయిద్యాలు,శివసత్తుల పూనకాలు,ఆదివాసుల గిరిజనుల జానపద కళారూపాలతో ఆలయానికి వెళ్తారు.గ్రామ దేవతకు శ్రీ బాపనమ్మ తల్లికి,గ్రామ రక్షణ కోసం,రోగాలు రాకుండా ఉండాలని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.పోతురాజు వేషధారణ గ్రామ దేవత శ్రీ బాపనమ్మ తల్లి అమ్మవారి తమ్ముడుగా భావించే పోతురాజు ఒంటికి పసుపు పూసుకొని,డప్పు చప్పుళ్లకు అనుగుణంగా ఉత్సాహంగా నృత్యంచేస్తారు.ఆదివాసుల గిరిజనుల సాంప్రదాయ ఉత్సవంలో గ్రామస్తులు తుర్రం జగదీష్ దొర (ఎంపీటీసీ) కంగల గన్నేమ్మ,కారంభవాని,కొమరం గౌరీ,రత్న కుమారి,మడి లావణ్య,కారంపోసిబాబు,కారం సుధ,తుర్రం లీలావతి,కొమరం సరస్వతి,పరదా సత్యవతి,కారం బాపన్న దొర,కలుం మంగ తదితరులు పాల్గొన్నారు.

# బాజిరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

## ఏ సి పి కి ఫిర్యాదు చేసిన టిఆర్ఎస్ నాయకులు

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
కోటగిరి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఏసీబీ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ వర్ని మండలం తగిలేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న ను చంపిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే అని అలాంటిది ఆయన బిఆర్ఎస్ వ్యక్తి అని చెబుతూ కాంగ్రెస్ నాయకులు ఆ హత్యను బాగిరెడ్డికి ఆపాదిస్తూ వర్నిలో చేసిన ధర్నాను బిఆర్ఎస్ పార్టీ తరఫున



తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. గత పది రోజుల క్రితమే ఆయన పోచారంని కలిసి సన్మానించిన ఫోటోలను చూపిస్తూ నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడని చెప్పారు. తగిలేపల్లి మాజీ సర్పంచ్ను హత్య చేసిన ఆ వ్యక్తిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ హత్య విషయంలో బాజిరెడ్డి గోవర్ధన్ కు ఎలాంటి సంబంధం లేకపోయినా ఆయనపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాజిరెడ్డి గోవర్ధన్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏసీపీని కోరారు. రెండు మూడు రోజుల్లో వాళ్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కటకం అశోక్ కి పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఘన సన్మానం

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన పద్మశాలి ముద్దుబిడ్డ కటకం అశోక్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగానియమించడంపై పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కటకం అశోక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ కోసం అశోక్ చేసిన సేవలను గుర్తించి ఆయనకు మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పద్మశాలి సంఘం నాయకులు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన బాధ్యతల్లో అశోక్ విజయవంతంగారాణించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్‌మాట్లాడుతూ.పద్మశాలి కులబాంధవుడైన కటకం అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులు కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అశోక్‌కు అప్పగించిన బాధ్యత కీలకమైనదని, ఆయన రాజకీయ ప్రస్థానంలో పద్మశాలి సమాజం అండగా నిలిచి పూర్తి సహకారం అందించాలని కోరారు.. పద్మశాలి కులబాంధవుల చిరకాల ఆకాంక్ష అయిన కమ్యూనిటీ హాల్, మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం మంత్రి దుద్దిళ్లశ్రీధర్‌బాబుతో మాట్లాడి అవసరమైన సహకారం అందేలా కృషి చేయాలని కోరారు.
పద్మశాలి సమాజం కేవలం వ్యాపార రంగానికే పరిమితం కాకుండా సామాజిక సేవ, ప్రజాసేవతో పాటు రాజకీయ రంగంలోనూ ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయడంతో పాటు సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

## కమలం పాలెం - నేలకోట కాలనీ రోడ్డు అధ్వానం

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
దేవీపట్నం: మండలం కమలం పాలెం నుంచి నేలకోట కాలనీ వరకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా మారింది.



రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు పడిపోయి, కంకర రాళ్లు బయటకు వచ్చేశాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. వర్షం వస్తే గుంతల్లో నీరు నిలిచి ఏ గుంత ఎంత లోతుందో తెలియక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటున్నాయి.
వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఆటోలు, కార్లు ఈ దారిలో రావడానికి నిరాకరిస్తున్నాయి.ముఖ్యంగా అత్యవసర సమయంలో ఈ రోడ్డు చాలా ప్రమాదకరంగా మారుతోంది. రోగులను, గర్భిణీలను ఆసుపత్రికి తరలించే సమయంలో అంబులెన్స్ సైతం సకాలంలో రాలేక ప్రాణాపాయం జరిగే అవకాశాలు ఉంటున్నాయి.
అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కమలం పాలెం, నేలకోట కాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆడపడుచు పెళ్లికి ఏ జె ఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**



వలిగొండ: మండల కేంద్రంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బుధవారం రోజున
పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన కంబాల పల్లి పద్మ, శంకర్ యాదవ్ కుమార్తె అనూజవివాహ వేడుకలు ఎస్వీఎస్ నీలాస్ కన్వెన్షన్ హాల్ అనాజ్ పూర్) ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న వివాహ వేడుకలలో పాల్గొని కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి10000/-రూపాయలు రెడ్ల రేపాకగ్రామానికి చెందిన కందుల భాస్కర్ సోదరి వివాహానికి హాజరై 5000 రూపాయలు ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

## లిటిల్ సొల్జర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.



**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
నడిగూడెం మండలం వేణుగోపాలపురం కి చెందిన చిగురుపాటి ఉపేందర్ బ్రెయిన్ స్ట్రోక్ రావటంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో లో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి డబ్బులు లేక పోవడం తోఈ విషయం తెలుసుకొని బుధవారం సాయంత్రం నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు చికిత్స పొందుతన్న ఉపేందర్ చెంతకు వెళ్లి వారి భార్య జ్యోతి కి 15,200 రూ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, నరేష్, అరుణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపింది.

## కలప ధరల పెంపునకు టింబర్ డిపో ఓనర్ల నిర్ణయం

### అధ్యక్షులు చెన్నమల్లు నరసింహచారి.

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
కోదాడ:ముడిసరుకు లభ్యత కష్టంగా మారడం, కార్మికుల కూలీలు పెరగడంతో సామిల్ టింబర్ డిపో ఉత్పత్తుల ధరలను పెంచాలని నిర్ణయించినట్లు కోదాడ సామిల్ అండ్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్



అధ్యక్షుడు చెన్నమల్లు నరసింహచారి తెలిపారు. బుధవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో యజమానుల సమావేశం నిర్వహించారు.?కలప దొరకకపోవడం, రవాణా కార్మికుల ఖర్చులు పెరగడంతో వ్యాపారం నిర్వహించడం భారం అవుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సెప్టెంబర్ 1 నుంచి పెంచిన కొత్త ధరలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గొల్లపల్లి అనిల్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి వేణుగోపాల్, కోశాధికారి గొల్లపల్లి బాలకృష్ణ, పమ్మి ఉపేంద్రచారి, పమ్మి నాగ బ్రహ్మచారి,లక్ష్మణరావు, ఇటికాల శివబ్రహ్మాచారి, భరత్ పటేల్, కొత్త శంకర్, అనంతరాములు, రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**
వలిగొండ: మండల పరిధిలోనీ రెడ్ల రేపాక బిఆర్ఎస్ నాయకులు కందుల భాస్కర్ సోదరి కందుల అలివేల మహేష్ వివాహ వేడుకలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని 5000 రూపాయలు పెళ్లి కానుకగా ఇవ్వడం జరిగింది ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ మొగిలి పాక నాయకులు మచ్చ నవీన్ మచ్చ సునీత స్వామి మొగిలి పాక పెంటయ్య మచ్చ రాజు మొగిలి పాక శామంత్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## షుగర్ పేషెంట్లకు మందుల పంపిణీ

### సర్పంచ్ షేక్ గౌస్

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**



కోటగిరి మండల కేంద్రంలోని యాద్గార్పూర్ గ్రామంలో సర్పంచ్ షేక్ గౌస్ ఆధ్వర్యంలో గ్రామంలోని షుగర్ పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉచితంగా షుగర్ పేషెంట్ల కొరకు అందిస్తున్న మందులనుగ్రామపంచాయతీ వద్ద పేషెంట్లకు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. నిరుపేద ప్రజలు వేలకు వేలు పెట్టి మందులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నందున వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మద్దూరు గ్రామంలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట:

### -జి. తిమ్మా రెడ్డి.

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**



పాములపాడుమండలంలోని, మద్దూరు గ్రామంలో నూతనంగా గంగమ్మ విగ్రహం ప్రతిష్ట చేశారు. ఈ గ్రామ పంచాయతీలోని, మద్దూరు, కృష్ణానగర్, పెంచికలపల్లె గ్రామాలలో విగ్రహ ప్రతిష్టకు ముందు వీధి వీధిన గ్రామ పొలిమేరల నందు, సన్నాయి మేళాలతో వేదమంత్రాలు నడుమ, ఘనంగా విగ్రహాలను ఊరేగింపు చేశారు. అనంతరం మద్దూరు గ్రామంలో నీటి సంఘం చైర్మన్ జి.తిమ్మారెడ్డి దంపతులు మద్దూరు, కృష్ణానగర్, పెంచికలపల్లె గ్రామాల ప్రజలందరూ కలిసి విగ్రహం ప్రతిష్టించడం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు జి.తిమ్మారెడ్డి మాట్లాడుతూ అందరి రైతులకు పాడిపశువుల యందు, పంటల యందు, నీటి ఎద్దడి లేకుండా గంగమ్మ తల్లి దీవెనలతో కరుణించి మన అందరిని సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## ఆత్మకూరులో ఘనంగా శాంతి మూర్తి(మిలాద్ ఉన్ నబీ) మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**



ఆత్మకూరు పట్టణంలోని, ఆసార్ మసీదులో శాంతి మూర్తి(మిలాద్ ఉన్ నబీ) మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆసార్ మసీదును ప్రత్యేకంగా అలంకరించారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన బోధనలు, సందేశాలను స్మరించుకున్నారు.వేడుకల సందర్భంగా మత పెద్దలు శాంతి, సోదరభావం, ఐక్యత, మానవతా విలువల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ గౌస్, ఆసార్ మాలిక్, బట్టల సుల్తాన్,ఫ్రూట్ కరీముల్లా, అమ్రుల్లా, లాలు, మాజీ కౌన్సిలర్ కలిముల్లా, హబీబ్, సయ్యద్ గౌస్, అశోక్, ఇర్ఫాన్, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ట్రై నెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం ఆగస్ట్ 27, 2026
www.trinetnews.com

# వంగరలో ఘనంగా నూతన కిరాణా అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం

**ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**

భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా అండ్ జనరల్ స్టోర్‌ను బుధవారం మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు సుహాసిని ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామ వార్డు మెంబర్ శారద--చక్రపాణి దంపతులు స్వయం ఉపాధిలో భాగంగా ఈ దుకాణాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు,ప్రజాప్రతినిధులు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు. గ్రామ



ప్రజలకు నాణ్యమైన కిరాణా, నిత్యావసర సరుకులను అందుబాటు ధరల్లో అందిస్తూ వ్యాపారం విజయవంతంగా కొనసాగాలనిఆకాంక్షించారు.దుకాణ నిర్వాహకులు శారద--చక్రపాణిమాట్లాడుతూ వంగర గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సరుకులను అందుబాటులోఉంచుతామని తెలిపారు. గ్రామస్తులు తమను ఆదరించి ప్రోత్సహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, వార్డు మెంబర్ గజ్జెల సురేష్, మాజీ సర్పంచ్ కండె రమేష్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి, వార్డు సభ్యులు వేముల సాధన, మిడిదొడ్డి తిరుపతి, స్థానిక నాయకులు కండె సంజీవ్, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుకాణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కామారెడ్డి ఏఐటీయూసీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి, ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లేబర్ క్లబ్‌లో ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా చైర్మన్ ఉప్ప ఉమారాణి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మున్సిపల్, ఇతర రంగాల కార్మికుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కామ్రేడ్ నరసింహారెడ్డి విగ్రహ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. బాలరాజు, జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర కార్యదర్శి వై. ఉమయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక కార్మిక చట్టాలనుఉపసంహరించాలని,





కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని మహాసభలో తీర్మానించారు. అన్ని కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకుని భవిష్యత్తులో ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పి. బాలరాజు, అధ్యక్షుడిగా బి. బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్. దశరథ్, కోశాధికారిగా ఎం.డి. రఫీక్‌ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని నూతన కమిటీ ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.

# పలు గ్రామాల్లో నూతన యువ ఎమ్మార్పీఎస్ కమిటీలు



**భీమదేవరపల్లి:, ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**

సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన యువ ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటు కొనసాగుతోంది.

ఇందులో భాగంగా రాంనగర్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కనకం రమేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కనక రాజును ఎన్నుకున్నారు. ముస్తాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కనక వినయ్, ఉపాధ్యక్షుడిగా మిడిదొడ్డి సృజన్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల కరుణాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చంటాయపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా లింగాల అఖిల్, ఉపాధ్యక్షుడిగా హర్షవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా లింగాల అజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రత్నగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పార్నందుల కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా చిట్టెంపెల్లి స్వామి, ప్రధాన కార్యదర్శిగా పార్నందుల ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ కో ఇన్‌చార్జి వేల్పుల ప్రశాంత్ హాజరయ్యారు.

# నందికొట్కూరు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి మరో ముందడుగు

## -మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.

**నందికొట్కూరు ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**





నందికొట్కూరు:నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నందికొట్కూరుపట్టణంలోని, మార్కెట్ యార్డ్‌లో శిథిలావస్థకు చేరిన భవనాలు, గోడలు, పైకప్పులతో పాటు కార్యాలయ భవనం విశ్రాంతి భవనం పునరుద్ధరణ పనులను రూ.37 లక్షల వ్యయంతో చేపట్టారు.పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో నేడు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లు పాల్గొని భవనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడం ద్వారా రైతులు, వ్యాపారులు మార్కెట్ యార్డ్ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలుఅందుబాటులోకి రానున్నాయి. ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది మరో ముందడుగు అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ మొల్ల.జాకీర్ హుసేన్, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మద్దూరు సొసైటీ చైర్మన్ వాడాల జనార్దన్ రెడ్డి, మహిళా నాయకులు డాక్టర్ డి.వనజ, డాక్టర్ మీనాక్షి దేవి, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రక్షణ కల్పించాలి

**దేవీపట్నం ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**

దేవీపట్నం: మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు టి.ఉదయ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దాడిని ఖండిస్తూ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.షరీఫ్ కు వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా పూసపాటి రేగ మండలానికి చెందిన విశాలాంధ్ర విలేఖరి



పందిరిపల్లి గోవింద్ పై రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ప్రజలకు ప్రభుత్వమునకు వారధిగా పనిచేస్తూ నాలుగో స్తంభం గా నిలిచిన మీడియాకు రక్షణ లేకుండా పోతుంది అనటానికి ఈ సంఘటన నిదర్శనం అని ఈ సందర్భంగా ప్రజా సమస్యలను వెలుగులోనికి తీసుకురావడంతో పాటు అక్రమ మైనింగ్ రియల్ ఎస్టేట్ వంటి కార్యకలాపాలను ప్రశ్నించడంతో కక్షగట్టి విలేఖరి గోవిందుపై దాడి చేయడం చేశారని పాత్రికేయుల స్వేచ్ఛకు భద్రతకు విఘాతం కలిగించే చర్యగా భావిస్తున్నామని దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో జర్నలిస్టుల పై ఇటువంటి దాడులు జరగకుండా విలేకరులకు తగిన భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి. ఉదయ్ వైస్ ప్రెసిడెంట్ బొంతు చక్రి లంక పోసిరావు కట్టుమూరి వీరబాబు కొమరం రాంబాబు పాక సన్నీ పలువురు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# గూడూరు లో ఘనం గా మిలాది-ఉన్-నబీ..

## ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే. పాశిం.



భవంతుని పై విశ్వాసన్ని కేవలం ప్రార్థనకెపరిమితం చేయకుండా పేదలకుసేవచేయడం ద్వారాఅచరణలో చూపించవచ్చునని ఎమ్మెల్యే.పాశిం.సునీల్ కుమార్ అన్నారు.

ఆయన బుధవారం గుండూరు పట్టణంలోని పి.యస్.అర్ పార్క్ వీధి నందు ముస్లిం మత పెద్ద లతో కలసిమిలాది -ఉన్ -నబీ శుభాకాంక్షలు తో ఒక్కక్కోరి తెలుపుతూ ప్రత్యేక ప్రార్ధన జరిపారు. ముస్లిం సోదరులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్న మసీద్ నిర్మాణ ప్రారంభం కార్యక్రమంలో ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కుమార్ తో ముస్లిం మత పెద్దలు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో కలసి ప్రార్ధన జరిపిఅనంతరం నిరుపేద లకు అన్నదానంచేశారు.

ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్ద లు. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పదో వార్డు లో వంద శాతం పూర్తైన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం : జానీ భాష



మాచర్ల పట్టణంలోని పదో వార్డు, 63వ బూత్ నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 100% విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ బాషా తెలియజేశారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# పారదర్శకంగా అనామలీస్ హియరింగ్...

అనామలీస్ హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ బి.లోకరాజు అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అనామలీస్ హియరింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనామలీస్‌కు సంబంధించిన అభ్యంతరాలు, వివరాలను పరిశీలించి, సంబంధిత దరఖాస్తుదారుల నుంచి అవసరమైన సమాచారం స్వీకరించారు. కార్యక్రమంలో వీఆర్వో శాయన ప్రకాష్, మురాల నరేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి నియోజకవర్గంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో స్థానిక శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు మరియు భక్తులతో కలిసి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగిన ఈ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొనడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది.

ఈ పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, పరశురాం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చిన్న యాదవ్, చంద్ర మౌళి, ప్రభాకర్ గౌడ్, నర్సింగ్, మల్లేష్ యాదవ్, కేబుల్ రమేష్, శ్రీకాంత్, నవీన్, సూరి, బాలకృష్ణ, ఉమేష్, ఉమాపతి, సూర్యకుమారి తదితర నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో రోగి దుస్థితి.. భుజాలపై మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు




**హనుమకొండ, ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**

వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు కనీస వసతులు అందడం లేదనే ఆరోపణలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఎక్స్‌రే పరీక్ష కోసం రోగిని తీసుకెళ్లేందుకు వీల్‌చైర్ అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులే అతడిని భుజాలపై మోసుకెళ్లిన దృశ్యం చర్చనీయాంశంగా మారింది.రోగులకు అత్యవసర వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం వీల్‌చైర్ కూడా అందుబాటులో లేకపోవడంపై రోగుల బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, వికలాంగులు, నడవలేని రోగులు వీల్‌చైర్ కోసం ఇబ్బందులుపడుతున్నారని ఆరోపిస్తున్నారు.ఎంజీఎంలో వసతుల లేమి, నిర్వహణ లోపాలపై గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు వెల్లువెత్తాయి.అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలతో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగికి కనీస రవాణా సౌకర్యం కూడా కల్పించలేని పరిస్థితి ఎందుకు నెలకొందని ప్రశ్నిస్తున్నారు.పేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ఎంజీఎంలో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే స్పందించాలని, అవసరమైన సంఖ్యలో వీల్‌చైర్లు అందుబాటులో ఉంచడంతో పాటు రోగులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన గృహాలు, వివాహ వేడుకల్లో పాల్గొన్న కర్ర సత్యప్రసన్న

**రామడుగు, ఆగస్టు26 ట్రై నెట్ న్యూస్**



గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యురాలు అలువాల రేణుక గంగాధర్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి ముగ్గు పూజ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రామడుగు గ్రామానికి చెందిన నవీన రాజు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బక్కశెట్టి వరలక్ష్మి నర్సయ్య పటేల్ దంపతుల కుమారుడు నవీన్ కుమార్ పటేల్--గౌతమి వివాహ వేడుకకు, గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు కొండ భాగ్య వెంకటేశం గౌడ్ దంపతుల కుమార్తె అఖిల--వెంకటేష్ గౌడ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షించారు.

# ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ముగిశాయి . అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ.. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం సూచీలను పడేసింది. ఐటీ, ఎఫ్‌సీఎంజీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. దీంతో సూచీలు నష్టాలను చవిచూశాయి.

**సెన్సెక్స్ (SENSEX)**
77,472.94
▼ -183.15 (-0.24%)

**నిఫ్టీ (NIFTY)**
24,207.75
▼ -126.80 (-0.52%)

బ్రెంట్ క్రూడ్ ధర
85.88 డాలర్లు

బంగారం ఔన్స్ ధర
4,618.87 డాలర్లు

డాలర్ సూచీ (DXY)
(సూచనాత్మకంగా)

సెన్సెక్స్ 183.15 పాయింట్లు కోల్పోయి 77,472.94 వద్ద ముగిసింది. నిఫ్టీ 126.80 పాయింట్లు పతనమై 24,207.75 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30లో ప్రధానంగా ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఎల్అండ్‌టీ, పవర్‌గ్రిడ్, టెక్‌మహీంద్రా, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. కోటక్‌బ్యాంక్, అల్ట్రాటెక్‌సిమెంట్, యాక్సిస్‌బ్యాంక్, టాటాస్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ షేర్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 85.88 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు ధర 4,618.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 'టగ్ ఆఫ్ వార్'ను ఎదుర్కొంటోంది: క్రిస్టిలినా జార్జివా

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 'టగ్ ఆఫ్ వార్' పరిస్థితి
పశ్చిమాసియా పరిణామాలతో చమురు సరఫరాకు ఇబ్బందులు
ఏఐ పెట్టుబడులు ప్రపంచ వృద్ధికి ఊతం
అమెరికా నుంచి ఇతర దేశాలకు విస్తరిస్తున్న ఏఐ పెట్టుబడులు
చమురు ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం
కఠిన విధానాలతో రుణభారం పెరిగే ముప్పు
తక్కువ ఆదాయ దేశాలకు మరింత కష్టాలు

పశ్చిమాసియా నుంచి వచ్చే ప్రతికూలతలు, ఏఐ రంగానికి లభిస్తోన్న సానుకూల డిమాండ్‌కు మధ్య ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 'టగ్ ఆఫ్ వార్' లాంటి పరిస్థితిని ఎదుర్కొంటోందని ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ ఎండీ క్రిస్టిలినా జార్జివా తెలిపారు.
పశ్చిమాసియాలోని పరిణామాలతో చమురు సరఫరాకు ఎదురైన ఇబ్బందులను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ



ఊహించిన దానికంటే మెరుగ్గానే ఎదుర్కొందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే సమయంలో కృత్రిమ మేధ రంగంలో పెరుగుతోన్న పెట్టుబడులు ప్రపంచ వృద్ధికి ఊతమిస్తున్నాయని చెప్పారు. హర్మూజ్ జలసంధి మూసివేతతో ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని.. గల్ఫ్ ప్రాంతాల నుంచి సరఫరా పెరగడం వంటి అంశాలు కొంతమేర తగ్గించాయని వివరించారు. అమెరికాలో మొదలైన ఏఐ పెట్టుబడుల జోరు ఇప్పుడు ఇతర దేశాలకూ విస్తరిస్తోందని ఆమె చెప్పారు. చమురు ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం ఎక్కువై.. కేంద్ర బ్యాంకులు కఠిన విధానాలను కొనసాగించవచ్చని వివరించారు. దీంతో రుణభారం, ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం పడుతుందన్నారు. తక్కువ ఆదాయం కలిగిన దేశాలు ఇంధన దిగుమతులపై ఆధారపడటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారొచ్చని జార్జివా తెలిపారు.

## ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన కంపెనీ యాపిల్

యాపిల్.. ప్రపంచంలో నంబర్-1
మైక్రోసాఫ్ట్ 2వ స్థానం
అమెజాన్ 3వ ర్యాంక్
1,500 కంపెనీలపై సర్వే
3,0000 నిపుణుల అభిప్రాయాలు
ఆవిష్కరణల్లో యాపిల్ ముందంజ
ఎన్విడియా 4వ స్థానం
జేపీమోర్గాన్ 5వ ర్యాంక్

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ మరో ఘనత సాధించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన కంపెనీగా నిలిచింది. మైక్రోసాఫ్ట్, అమెజాన్ కంపెనీలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ మేరకు ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ కార్న్ ఫెర్రీ, ఫార్చ్యూన్.కామ్ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.
ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 1500 కంపెనీలపై సర్వే నిర్వహించి ఈ ర్యాకింగ్‌లు ఇచ్చారు. ఆదాయం ఎక్కువ ఉన్న కంపెనీలను వడబోసి జాబితా రూపొందించారు. 3 వేల మందికి పైగా ఎగ్జిక్యూటివ్‌లు, డైరెక్టర్లు, సెక్యూరిటీస్ విశ్లేషకుల ఆధారంగా టాప్-50 ర్యాంకులను నిర్ణయించారు. ఆవిష్కరణలు, నిర్వహణ, సామాజిక బాధ్యత, కంపెనీ ఆస్తులు వంటి పలు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచి యాపిల్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఏఐ రంగంలో నాయకత్వం, ఓపెన్‌ఏఐ భాగస్వామ్యం, కోపైలట్ బ్రాండెడ్ ఏఐ అప్లికేషన్స్ ఆధారంగా మైక్రోసాఫ్ట్ రెండో స్థానంలో నిలిచింది. అమెజాన్-3, ఎన్విడియా-4, జేపీమోర్గాన్ చేజ్-5, బెర్క్‌షైర్ హాత్వే-6, కాస్ట్‌కో హోల్‌సేల్-7, ఆల్ఫాబెట్-8, వాల్‌మార్ట్-9, అమెరికన్ ఎక్స్‌ప్రెస్-10వ స్థానాలను ఆక్రమించాయి.



## హెచ్‌ఐవీ నివారణ ఇంజెక్షన్ దేశీయంగా తయారీ

హెచ్‌ఐవీ సంక్రమణను అడ్డుకునే ఇంజెక్షన్ లెనాకాపవిర్ త్వరలోనే భారత మార్కెట్లోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. హెచ్‌ఐవీ ముప్పు ఎక్కువగా ఉన్న, కనీసం 35 కిలోల బరువు ఉండే పెద్దలు, యుక్తవయస్కుల్లో లైంగిక సంపర్కం ద్వారా వచ్చే హెచ్‌ఐవీ-1 వ్యాప్తిని అడ్డుకునేందుకు ఈ నివారణ మందును ఏడాదికి 2 సార్లు ఇవ్వాలని సిఫారసు చేస్తున్నారు. ఈ సూదిమందును దేశీయంగా ఉత్పత్తి చేయడానికి, విక్రయించేందుకు వీలుగా డాక్టర్ రెడ్డీస్, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్‌కు మూడో దశ క్లినికల్ పరీక్షలు, బయోఈక్వివలెన్స్ అధ్యయనాల నుంచి మినహాయింపు ఇవ్వాలని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ)కు చెందిన సబ్జెక్టు నిపుణుల కమిటీ (ఎస్‌ఈసీ) నిర్ణయం




తీసుకుంది. ఈ నెలలో జరిగిన సమావేశంలో కమిటీ ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. మార్కెట్లోకి వచ్చిన తర్వాత నిర్వహించే ఫేజ్-4 క్లినికల్ పరీక్షల ద్వారా ప్రభావశీలత వివరాలను సేకరించి, సమర్పించాలని ఈ కంపెనీలను ఆదేశించింది.
డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఈ ఇంజెక్షన్‌ను 463.5 మిల్లీగ్రాములు/1.5మిల్లీలీటర్ల మోతాదు సామర్థ్యంతో దేశంలో తయారు చేసి, విక్రయించేందుకు అనుమతి కోరుతూ ప్రతిపాదనలు సమర్పించింది. దేశీయంగా క్లినికల్-3 ట్రయల్స్, అధ్యయనాల నుంచి మినహాయింపు ఇవ్వడానికి గల కారణాలను వివరించింది. ఎంక్యూర్ కూడా ఇదే రకమైన ప్రతిపాదనలను సమర్పించింది. మార్కెటింగ్ అనుమతులు లభించిన మూడు నెలల వ్యవధిలో, ఈ రెండు కంపెనీలు ఫేజ్-4 అధ్యయన ప్రణాళికలను సీడీఎస్‌సీఓకు సమర్పించాలి.
అమెరికాలో గిలియడ్ సైన్సెస్ విక్రయించే బ్రాండెడ్ ఔషధానికి ఏడాదికి ఒక వ్యక్తి దాదాపు 28,000 డాలర్లు (సుమారు రూ.26.60 లక్షలు) వెచ్చించాలి. భారతీయ జెనరిక్ కంపెనీలు ఏడాదికి ఒక వ్యక్తికి కేవలం 40 డాలర్ల (సమారు రూ.3,800) ధరకే అందించే వీలుంది. భారత్‌లో దీని తుది ధర ఎంతనేది ఆయా కంపెనీల నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

## ఈజెనెసిస్‌లో రూ.133 కోట్ల పెట్టుబడులు: నాట్కోఫార్మా

అదనంగా 1.4 కోట్ల డాలర్లు పెట్టుబడి
మొత్తం పెట్టుబడి రూ.210 కోట్లకు చేరనుంది
అవయవ మార్పిడికి దోహదమయ్యే పరిశోధనలకు ఊతం

హైదరాబాద్: అమెరికా బయోటెక్నాలజీ సంస్థ ఈజెనెసిస్ ఇంక్.లో అదనంగా రూ.133 కోట్ల (1.4 కోట్ల డాలర్ల) పెట్టుబడిని నాట్కో ఫార్మా పెట్టనుంది. ఇందులో నాట్కో ఫార్మా కెనడా ఇంక్. 95 లక్షల డాలర్లు, నాట్కో ఫార్మా సౌత్ ఆఫ్రికా ప్రొప్రైటరీ లిమిటెడ్ 45 లక్షల డాలర్లు చొప్పున పెట్టుబడి పెట్టనున్నాయి.
ఈ మొత్తాన్ని కన్వర్టబుల్ ప్రామిసరీ నోట్ల రూపంలో సమకూర్చనున్నట్లు నాట్కో తెలిపింది. 2024లో ప్రిఫర్డ్ స్టాక్ రూపంలో ఈజెనెసిస్‌లో 80 లక్షల డాలర్ల పెట్టుబడిని నాట్కో ఫార్మా పెట్టింది. తాజాగా పెట్టుబడితో కలిపి నాట్కో మొత్తం పెట్టుబడి రూ.210 కోట్లకు చేరనుంది.




ప్రపంచవ్యాప్తంగా అవయవ దానానికి కొరత ఉన్న దృష్ట్యా సురక్షితం- సమర్థమైన అవయవాల అభివృద్ధిపై ఈజెనెసిస్ పరిశోధనలు చేస్తోంది.
మనుషులకు ఇతర జీవుల అవయవాలు అమర్చేటప్పుడు ఎదురయ్యే కణ అసమతుల్యతలను, వైరస్ ముప్పును జన్యు ఇంజినీరింగ్ ద్వారా పరిష్కరించే సాంకేతికతను ఈ సంస్థ అభివృద్ధి చేస్తోంది. 'ఈజెనెసిస్ జీనోమ్ ఇంజినీరింగ్ అండ్ ప్రొడక్షన్' పేరుతో పిలిచే ఈ పరిశోధన ద్వారా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు వీలవుతుందని నాట్కో తెలిపింది.

## త్వరలో దేశీయ మార్కెట్‌లోకి ఫిలిప్స్ స్మార్ట్‌ఫోన్స్

ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ ఫిలిప్స్ స్మార్ట్‌ఫోన్ సెగ్మెంట్‌లోకి అడుగుపెడుతోంది. ఇప్పటి వరకూ ఫీచర్ ఫోన్లకే పరిమితమైన ఈ కంపెనీ.. త్వరలోనే కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేయనుంది. ా7221 పేరిట తీసుకురాబోతుంది. ఇందుకు సంబంధింన ఫోన్ డిజైన్‌ను ఇప్పటికే అమెజాన్ మైక్రోసైట్‌లో కంపెనీ విడుదల చేసింది. ఫోన్ ధరలను, లాంచ్ తేదీని కంపెనీ పేర్కోనప్పటికీ.. కొన్ని ఫీచర్లను మాత్రం వెల్లడించింది.
మైక్రోసైట్‌లోని వివరాల ప్రకారం.. 6జీబీ, 8జీబీ ర్యామ్, 128జీబీ, 256 జీబీ స్టోరేజ్ సదుపాయంతో ఈ ఫోన్ రానుంది. 5జీకి సపోర్ట్ చేస్తుంది. డ్యూయల్ స్టీరియో స్పీకర్స్ అల్ట్రా మాక్స్ ఆడియో ఫీచర్లు ఉన్నాయి. ఫోన్ వెనుక వైపు 64ఎంపీ ఏఐ ప్రధాన కెమెరా, ముందు వైపు 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంటుంది. ఐపీ 64 రేటింగ్‌తో రానున్న ఈ ఫోన్ వెనుక భాగంలో ూజుణ ఫ్లాష్ లైట్ ఉంది. బ్లాక్, సిల్వర్, వైట్ రంగుల్లో లభ్యం కానుంది. అమెజాన్ ద్వారా ఈ స్మార్ట్‌ఫోన్ విక్రయించనున్నారు.



# ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘టాక్సిక్’.. ‘ధురంధర్ 2’ని క్రాస్ చేసిన మూవీ



ఎన్నో వాయిదాల తర్వాత యశ్ ‘టాక్సిక్’ ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రీసేల్ బుకింగ్స్‌లో రికార్డు సృష్టించింది. దీంతో ప్రస్తుతం ‘టాక్సిక్’ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.ం

**‘ధురంధర్ 2’ను బీట్ చేసిన టాక్సిక్..**

ప్రీసేల్ బుకింగ్స్‌లో ఈ సినిమా హవా చూపించింది . బ్లాక్‌బస్టర్ ‘ధురంధర్ 2’ను బీట్ చేసింది. ‘ధురంధర్ 2’ ప్రీసేల్‌లో 14 లక్షల టికెట్స్ అమ్ముడు కాగా.. ‘టాక్సిక్’ 16 లక్షలు సేల్ అయ్యాయి. ఈ భారీ ఓపెనింగ్స్‌తో మొదటి రోజు అలవోకగా రూ.100 కోట్లు సాధించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

**దయచేసి షేర్ చేయకండి..**

గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రిలీజ్ నేపథ్యంలో ఆగస్టు 25న రాత్రి ‘టాక్సిక్’ టీమ్ ఓ ప్రకటన విడుదల చేసింది. ‘ఇది కేవలం సినిమా మాత్రమే కాదు.. ఎంతోమంది సాంకేతిక నిపుణులు, నటీనటులు, సిబ్బంది ఎన్నో ఏళ్లపాటు ప్రేమతో, అడుగు అడుగునా కష్టపడి నిర్మించిన ప్రపంచం. మీరు ఈ చిత్రాన్ని థియేటర్లలో బిగ్ స్క్రీన్‌పై అందరితో కలిసి వీక్షించాలని మేం కోరుకుంటున్నాం. థియేటర్లలో సినిమా చూస్తున్నప్పుడు సన్నివేశాలను మీ ఫోన్‌లలో రికార్డ్ చేసి .. సోషల్ మీడియాలో పోస్ట్ చేయద్దు. సినిమా కథని, ట్విస్టులను బయటకు చెప్పొద్దు’ అని టీమ్ విజ్ఞప్తి చేసింది.

# వివాదం వేళ.. కృతి సనన్ రాఖీ యాడ్ తొలగింపు



కృతి సనన్ నటించిన ‘రక్షా బంధన్ యాడ్’ను ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ ‘జివ’ తొలగించింది. ఈ ప్రకటనలో ఆమె ధరించిన దుస్తులపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమవ్వడం, రాజకీయంగానూ చర్చనీయాంశం కావడంతో సదరు సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.దీనిపై ‘జివ’ వివరణ ఇచ్చింది. “మాకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, పండగలపై ఎంతో గౌరవం ఉంది. రాఖీ లాంటి పండగను కుటుంబమంతా చేసుకోవాలని మేం భావించాం. అందులో భాగంగానే పెంపుడు జంతువులకు కూడా ప్రేమను పంచాలనుకున్నాం. కానీ, మా యాడ్ వల్ల సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలు దెబ్బతిన్నాయి. మేం ఉద్దేశపూర్వకంగా ఇలా చేయలేదని మరోసారి స్పష్టం చేస్తూ.. ఈ ప్రకటనను అన్ని మాధ్యమాల నుంచి తొలగిస్తున్నాం. ఈ పండగను మీ అందరూ ఎంతో ఆనందంగా చేసుకోవాలని కోరుకుంటున్నాం” అని ‘జివ’ ఓ నోట్ విడుదల చేసింది రాఖీ నేపథ్యంలో ఇటీవల ఈ యాడ్‌ను విడుదల చేయగా ఇందులో కృతి వస్త్రధారణ, పెంపుడు శునకానికి రాఖీ కట్టడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. అలాంటి దుస్తులు వేసుకుని రాఖీ కట్టడాన్ని తప్పుపడుతూ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ మండిపడ్డారు. సంప్రదాయ భారతీయ పండగకు ఎలాంటి దుస్తులు వేసుకోవాలో తెలియదా అంటూ ప్రశ్నించారు. ఇదే సమయంలో కృతికి రాహుల్ గాంధీ మద్దతిచ్చారు. ఆయనకు కౌంటర్ ఇస్తూ మళ్లీ కంగనా పోస్ట్ పెట్టారు. ఈ వరుస వాడీ వేడి పోస్టుల నేపథ్యంలో సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది.

# ధర్మన్‌లో శ్రియ?



‘పువ్వల్లే నవ్వుల్ నవ్వుల్.. నవ్వల్లే మువ్వల్ మువ్వల్.. ’ అంటూ ‘శివాజి’ చిత్రంలో ప్రేమ పాటలు పాడుతూ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు అగ్రహీరో రజనీకాంత్, శ్రియ. ఈ సినిమాతో విజయవంతమైన జోడీ అనిపించుకున్న ఈ జంట ఇప్పుడు మరోసారి తెరపైకి రాబోతుందంటే ప్రేక్షకులకు పండగే కదా! అయితే ఆ దిశగానే చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రజనీకాంత్ ప్రధాన పాత్రలో ‘ధర్మన్’ అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా శ్రియ.. రజనీతో కలిసి ఉన్న ఫొటోను ‘హ్యాపీ డే’ అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో రజనీ ‘ధర్మన్’ సినిమా లుక్‌లో కనిపించడంతో.. ఈ చిత్రంలో శ్రియ కూడా ఓ కీలక పాత్రలో మెరవనుందంటూ ప్రేక్షకుల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. మరి ఇందులో నిజమెంత ఉందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.

# ఇద్దరు అధికారులు.. ఒకటే సత్యం



కథానాయకుడు పృథ్వీరాజ్ సుకుమారన్, బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం ‘దాయరా’. మేఘనా గుల్జార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. వినీత్ జైన్, ధవల్ గడా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబరు 18న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. “ఇద్దరు అధికారులు. రెండు దృక్కోణాలు. ఒకే సత్యం. ఆగస్టు 31న అధికారిక ట్రైలర్ విడుదల కానుంది” అనే వ్యాఖ్యను జోడించింది. ఈ పోస్టర్‌లో పృథ్వీ, కరీనా ఇద్దరు సీరియస్ లుక్‌లో వారి వెనక అస్పష్టంగా ఉన్న ఒక ముఖం కనిపించిన తీరు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ఇద్దరు అధికారులు రెండు వేర్వేరు దర్యాప్తులతో ఒకే విధమైన సత్యాన్ని అన్వేషించడమే ఈ చిత్ర కథాంశమని సినీవర్గాలు తెలిపాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమా హిందీ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బ్రహ్మాస్త్ర 2 ప్రపంచంలోకి సైయారా సుందరి?



గతేడాది ‘సైయారా’తో యువతలో మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది బాలీవుడ్ యువకథానాయిక అనీత్ పడ్డా. ఇందులో ప్రేమికురాలిగా కనిపించి కుర్రకారుని ఉర్రూతలూగించిన ఆమె... ఇప్పుడు ‘బ్రహ్మాస్త్ర 2’ ప్రపంచంలోకి అడుగుపెట్టబోతుందట. హీరో రణ్‌బీర్ కపూర్, అలియా భట్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్న ‘బ్రహ్మాస్త్ర’కి సీక్వెల్‌గా దీన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఇందులో దీపికా పదుకొణె ఓ శక్తిమంతమైన పాత్రలో అలరించనుందని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రంలో మరో కీలక పాత్ర కోసం అనీత్ పడ్డాను చిత్రబృందం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంకా చర్చలు జరుగుతున్నాయని, ఒకవేళ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే.. ప్రేక్షకులు ఆమెను విభిన్నమైన పాత్రలో చూసి ఆశ్చర్యపోతారని బాలీవుడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అనీత్.. దర్శకుడు మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న ఓ రొమాంటిక్ డ్రామాతో బిజీగా ఉంది.

# యుద్ధరంగంలోకి ‘గాంధారి’



“ఈ లోకంలో కృష్ణుడు మరోసారి గాంధారిని పరీక్షించాడు. కానీ ఇప్పుడీ మహాసంగ్రామంలో స్వయంగా గాంధారినే యుద్ధరంగంలోకి అడుగుపెట్టబోతుంద”ని అంటోంది తాప్సి. మరి కుమార్తె కోసం రణరంగంలోకి అడుగుపెట్టిన ఆమె గెలిచిందో? లేదో తెలుసుకోవాలంటే ‘గాంధారి’ సినిమా చూడాల్సిందే. తాప్సి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమిది. దేవాశిష్ మఖిజా దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబరు 3న నెట్‌ఫ్లిక్స్‌లో రానుందీ చిత్రం. ఈ నేపథ్యంలోనే సామాజిక మాధ్యమాల వేదికగా ట్రైలర్‌ను విడుదల చేసింది సినీబృందం. “మహాభారతంలో గాంధారి తన భర్త కోసం కళ్లకు గంతలు కట్టుకుంది. మరి మీ కుమార్తె కోసం మీరేం చేస్తారు?” లాంటి సంభాషణలతో, యాక్షన్ సీక్వెన్స్‌తో సాగుతున్న ఈ ట్రైలర్ సినీప్రియుల్ని ఆకట్టుకుంటోంది. ఇందులో అదృశ్యమైన తన కుమార్తెను రక్షించుకోవడానికి పోరాటం చేసే అంధురాలైన తల్లి పాత్రలో కనిపించనుంది తాప్సి. ఇష్వాక్ సింగ్, ఛాయా కదమ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# చికెన్, మటన్ మానేసి.. భోజనం మధ్య 14 గంటల గ్యాప్ ఉంటే..

## షుగర్ వచ్చే ఛాన్స్ తక్కువంట




షుగర్.. అందరినీ భయపెడుతున్న దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య.
ఔెనూ లెక్కల ప్రకారం ప్రపంచంలో 83 కోట్ల మంది షుగర్ బాధితులు.
భారతదేశంలో 18 ఏళ్లు నిండిన వారు 7.7 కోట్ల మంది షుగర్ తో బాధితులు.
మరోవైపు 2.5 కోట్ల మంది ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నారు.
తమకు డయాబెటిస్ ఉన్నది తెలియనివారు 50% మంది ఉన్నారు: ఔెనూ




### పరిశోధనలో ప్రధాన విషయాలు



దేశంలోని అనేక ప్రాంతాల్లోని రీసెర్చ్ సెంటర్లలో ఓపెన్ లేబుల్ ట్రయల్స్ నిర్వహించారు.
టైప్ 2 డయాబెటిస్ ఉన్న 25 నుండి 60 ఏళ్ల వయసున్న 96 మంది మహిళలపై రీసెర్చ్ చేశారు.
వీరికి డయాబెటిస్ చికిత్స లేకుండా 14 గంటల గ్యాప్‌తో కూరగాయల భోజనం ఇచ్చారు.
96 మందిలో 90 మంది మహిళలు 24 వారాల అధ్యయనంలో పాల్గొన్నారు.

ఆహార వివరాలు

మటన్, చికెన్, చేపలు, గుడ్డు వంటి నాన్ వెజ్ మినహాయింపు.
కూరగాయలు, పండ్లు, పప్పులు, పాల ఉత్పత్తులు, తృణధాన్యాలు, పీచు పదార్థాలు ఉన్న ఆహారం ఇచ్చారు.

14 గంటల గ్యాప్ విధానం

ప్రతి రోజూ 10 గంటల వ్యవధిలోనే ఆహారం ఇచ్చారు.
ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల మధ్య భోజనం.
రాత్రి 7 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 9 గంటల వరకు అంటే 14 గంటలు ఎటువంటి ఆహారం ఇవ్వలేదు.

పరిశోధన ఫలితాలు

ప్రయోగం ముగిసే సమయానికి --
చికిత్స తీసుకుంటున్న వారిలో ఎహెూ1ఎ లెవెల్స్: 7.65%
పరిశోధనలో పాల్గొన్న మహిళలలో ఎహెూ1ఎ లెవెల్స్: 6.53%
రెండింటి మధ్య వ్యత్యాసం: 1.12 శాతం పాయింట్లు.

**టైప్ 2 డయాబెటిస్‌పై మానవ జన్యుశాస్త్ర పరిశోధకులు అనూభ మహజన్ టీం పరిశోధన.**
**రోజూ లాక్టో వెజిటేరియన్ ఆహారం తీసుకుంటూ 14 గంటల రాత్రిపూట గ్యాప్ ఉంటే రక్తంలో గ్లూకోజ్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉన్నాయని తేలింది.**
**24 వారాల రీసెర్చ్‌లో డయాబెటిస్‌కు చికిత్స తీసుకుంటున్న వారితో పోలిస్తే,**
**చికెన్, మటన్ తినకుండా వెజిటేరియన్ ఫుడ్ తీసుకున్న వారిలో ఎహెూ1ఎ లెవెల్స్ కంట్రోల్‌లో ఉన్నాయని.**



# తియ్యటి బంధం.. కమ్మటి భోజనం

రక్షా బంధనం రోజున అన్నదమ్ములు ఇంటికి వస్తున్నారా? ప్రేమగా రాఖీ కట్టి, ఆ చేత్తోనే కమ్మటి భోజనం వడ్డించండి. చిన్ననాటి ఊసులు కలబోసుకుంటూ, ఆనందంగా అందరూ కలిసి ఆరగించండి. మీ మెనూ ఇలా ఉందంటే.. ఎక్కువ ప్రయాస లేకుండా వేగంగా వంట పూర్తవుతుంది.

**గోబీ 65**

కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1, మైదా, మొక్కజొన్నపిండి – అర కప్పు చొప్పున, బియ్యప్పిండి, పెరుగు – 2 టేబుల్ స్పూన్ల చొప్పున, ధనియాల పొడి, సాధారణ కారం, కశ్మీరీ కారం – స్పూన్ చొప్పున, గరంమసాలా, జీలకర్ర పొడి – అర స్పూన్ చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం – టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు – తగినంత, ఫుడ్ కలర్ – కొద్దిగా, నూనె – వేయించడానికి సరిపడా

తాలింపు: వెల్లుల్లి తరుగు, నూనె – టేబుల్ స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి – 3, కరివేపాకు – 2 రెమ్మలు, ఎండుమిర్చి – ఒకటి

తయారీ: కడిగిన క్యాలీఫ్లవర్‌ను చిన్న పూలుగా విడదీయాలి. మైదా, మొక్కజొన్నపిండి, బియ్యప్పిండి, తగినన్ని నీళ్లు, రెండు రకాల కారాలూ, గరంమసాలా, ధనియాలు, జీలకర్ర పౌడర్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, పెరుగు, ఉప్పు వేసి కలపాలి. పిండి మరీ పలుచగా ఉండకూడదు. ఇందులో క్యాలీఫ్లవర్ పూలు వేసి అన్నిటికీ పిండి సమానంగా పట్టేలా కలపాలి. కడాయిలో నూనె వేడిచేసి.. వీటిని మధ్యస్థమైన సెగ మీద బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. మరో ప్యాన్‌లో టేబుల్ స్పూన్ నూనె వేడిచేసి.. ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి వేసి.. మంచి వాసన వచ్చే వరకూ వేయించాలి. ఇప్పుడు వేయించిన గోబీని ఇందులో వేసి.. నిమిషం తర్వాత సెగ తీసేస్తే సరిపోతుంది. బియ్యప్పిండి వేయడం వల్ల కరకరలాడతాయి. నూనె తగినంత వేడిగా ఉన్నప్పుడే గోబీ వేయించాలి. లేకుంటే సరిగ్గా వేగదు, ఎక్కువ నూనె పీల్చుకుంటుంది.

**రోజ్ ఫాలూదా**

**కావలసినవి: ఫలూదా సేవ్ - 2 కప్పులు, పాలు - 4 కప్పులు, రోజ్ సిరప్ - కప్పు, పంచదార - పావు కప్పు, సబ్జా గింజలు - రెండు టేబుల్ స్పూన్లు, వెనీలా ఐస్ క్రీమ్ - కప్పున్నర, టూటీ ఫ్రూటీ - కొద్దిగా, బాదం పిస్తా పలుకులు - మూడు టేబుల్ స్పూన్లు, పండ్ల ముక్కలు - గుప్పెడు**

తయారీ: పాలను కాచి చల్లార్చాలి. సబ్జా గింజలను నీళ్లలో వేసి నాననివ్వాలి. ఫాలూదా సేవ్‌ను మరుగుతున్న నీళ్లలో వేసి మెత్తగా ఉడికించి.. ఆ నీళ్లు వడకట్టాలి. చల్లారిన పాలలో రోజ్ సిరప్, పంచదార వేసి కలపాలి. సర్వింగ్ గ్లాసుల్లో టూటీ ఫ్రూటీ, ఫాలూదా సేవ్ వేయాలి. తర్వాత నానిన సబ్జా గింజలు, పాలు జత చేయాలి. ఇప్పుడు వెనీలా ఐస్ క్రీమ్ వేసి.. పైన పండ్ల ముక్కలు జోడించాలి. చివరగా డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లి.. ఐస్ క్యూబ్స్ వేస్తే రుచికరమైన ఫాలూదా సిద్ధం.

**షాహీ పులావ్**

కావలసినవి: బాస్మతి బియ్యం – 2 కప్పులు, నూనె, నెయ్యి – 2 టేబుల్ స్పూన్ల చొప్పున, ఉల్లి తరుగు – పావు కప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్, జీలకర్ర, పంచదార, నిమ్మరసం – స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి – 2, షాజీరా – అర స్పూన్, దాల్చినచెక్క – అంగుళం ముక్క, లవంగాలు, యాలకులు – 4 చొప్పున, బిర్యానీ ఆకు, స్టార్‌మొగ్గ – ఒక్కొకటి, ఉప్పు – తగినంత, కుంకుమపువ్వు – కొద్దిగా, పాలు – రెండు టేబుల్ స్పూన్లు, పచ్చి బఠాణీలు, క్యారెట్, క్యాలీఫ్లవర్, బీన్స్ ముక్కలు – అర కప్పు చొప్పున, బాదం, జీడిపప్పు – పావు కప్పు చొప్పున, పిస్తా, ఎండుద్రాక్ష – రెండు టేబుల్ స్పూన్ల చొప్పున

తయారీ: బియ్యం కడిగి నానబెట్టాలి. కుంకుమపువ్వును పాలలో వేసి పక్కనుంచాలి. కుక్కర్‌లో నూనె వేడిచేసి.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, స్టార్‌మొగ్గ, యాలకులు, జీలకర్ర, షాజీరా, లవంగాలు, బాదం, పిస్తా, జీడిపప్పు, ఎండుద్రాక్షలను వేయించాలి. అందులో ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి పేస్ట్, కూరగాయల ముక్కలు వేసి కలియబెడుతుండాలి. రెండు మూడు నిమిషాల తర్వాత నానిన బియ్యం, తగినన్ని నీళ్లు, ఉప్పు, పంచదార, నిమ్మరసం, కుంకుమపువ్వు కలిపిన పాలు, నెయ్యి చేర్చి.. మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. అంతే.. 'షాహీ పులావ్' రెడీ. ఇక బూందీ రైతాతో వడ్డించారంటే అద్దిరిపోతుంది.

**పిస్తా బర్ఫీ**

కావలసినవి: పిస్తా పప్పులు – 2 కప్పులు, పిస్తా పలుకులు – 2 టేబుల్ స్పూన్లు, పంచదార పొడి – కప్పు, మిల్క్ పౌడర్ – అర కప్పు, పాలు – పావు కప్పు, నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు, యాలకులపొడి – అర స్పూన్, కుంకుమపువ్వు – చిటికెడు, రోజ్‌వాటర్ – స్పూన్

తయారీ: కుంకుమపువ్వులో రెండు స్పూన్ల వెచ్చని పాలు పోసి పక్కనుంచాలి. పిస్తాపప్పులను 2 గంటలు వేడినీళ్లలో నానబెట్టి, పై పొట్టు తీసేయాలి. తడి లేకుండా ఆరబెట్టి, మెత్తగా గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడిచేసి.. సన్న సెగ మీద పిస్తా పొడిని కొద్దిగా వేయించాలి. అందులో మిల్క్ పౌడర్, పంచదార పొడి జతచేసి కలియబెట్టాలి. తర్వాత కొద్దికొద్దిగా పాలు పోస్తూ.. ఉండలు కట్టకుండా నిరంతరం కలుపుతుండాలి. నాలుగైదు నిమిషాల తర్వాత.. కుంకుమపువ్వు వేసిన పాలు, యాలకులపొడి, రోజ్‌వాటర్ జోడించి, కలియబెడుతూనే ఉండాలి. మిశ్రమం ప్యాన్ అంచుల నుంచి విడిపోతున్నప్పుడు.. స్టవ్ ఆఫ్ చేసి, నెయ్యి రాసిన పళ్లెంలో సమంగా సర్దాలి. పైన పిస్తా పలుకులు చల్లి.. మెల్లగా నొక్కితే అంటుకుంటాయి. ఇప్పుడు నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేసుకోవాలి. పిస్తాపప్పులను ఎక్కువగా వేయిస్తే.. వాటి రంగు తగ్గడమేగాక బర్ఫీ రుచి కూడా మారుతుంది. పిస్తాలను ఏకబిగిన గ్రైండ్ చేయకుండా పల్స్ చేయాలి. మిశ్రమాన్ని మరీ ఎక్కువసేపు ఉడికిస్తే బర్ఫీ గట్టిపడిపోతుంది.



**చీజ్ పరోటా**

కావలసినవి: గోధుమపిండి – 2 కప్పులు, ఉప్పు – తగినంత, నూనె – టేబుల్ స్పూన్, నెయ్యి – 3 టేబుల్ స్పూన్లు, చీజ్ – కప్పున్నర, ఉల్లి, క్యాప్సికమ్ తరుగు – పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి – 1, కొత్తిమీర – గుప్పెడు, చిల్లీఫ్లేక్స్ – స్పూన్, మిరియాల పొడి, ఛాట్ మసాలా, అల్లం తురుము, వామాకు పొడి – అర స్పూన్ చొప్పున

తయారీ: గోధుమపిండిలో తగినన్ని నీళ్లు, ఉప్పు, నూనె వేసి కలపాలి. మళ్లీ మళ్లీ కలిపి.. మెత్తగా అయ్యేట్లు చేసి.. అరగంట నాననివ్వాలి. మరో గిన్నెలో చీజ్, ఉల్లి, పచ్చిమిర్చి, ప్సికమ్, కొత్తిమీర, చిల్లీఫ్లేక్స్, వామాకు పొడి, ఛాట్ మసాలా, అల్లం తురుము, మిరియాల పొడి వేసి కలపాలి. ఈ స్టఫింగ్‌ను, నానిన గోధుమపిండిని కూడా 6 సమాన భాగాలుగా చేయాలి. పిండితో చిన్న పూరీల్లా వత్తాలి. ఒక్కోదాని మధ్యలో చీజ్ స్టఫింగ్ ఉంచి, అంచులను మూసేయాలి. దానిపై కొద్దిగా పొడి పిండి చల్లి.. స్టఫింగ్ బయటకు రాకుండా జాగ్రత్తగా పరోటాలు చేయాలి. అన్నీ అయ్యాక.. కాలుతున్న పెనంమీద తగినంత నెయ్యి వేసి.. రెండువైపులా కాల్చుకోవాలి. ఉల్లి, క్యాప్సికమ్‌లను చాలా సన్నగా తరిగితే, పరోటా బాగా వస్తుంది. చీజ్ బయటకు రాకుండా అంచులను బాగా సీల్ చేయాలి. సెగ మధ్యస్థంగా ఉండాలి. వీటికి పుదీనా చట్నీ మంచి కాంబినేషన్.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# స్వర వైభవానికి.. సుస్వర కృతజ్ఞత






**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
గాన కళాప్రపూర్ణ, స్వరసమ్రాట్ డా. టి. శరత్ చంద్ర స్వర సారధ్యంలో గాన గాంధర్వ ఘంటసాల "స్వర వైభవానికి.. సుస్వర కృతజ్ఞత" పేరిట సినీ సంగీత విభావరి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా వెంకట దీక్షితులు కళా వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజిజిఏ చైర్మన్ యూఎస్ఏ దాము గెడాల పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర నిర్వహ ప్రముఖ గాయనీ, గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# 'విశ్వనియమాలు - విశ్వ రహస్యాలు పార్ట్ - 2' గ్రంథావిష్కరణ

**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
ప్రముఖ రచయిత డా. నిర్మల లక్కరాజు రచించిన 'విశ్వ నియమాలు , విశ్వరహస్యాలు' పార్ట్ – 2' పుస్తకావిష్కరణ సభ ఆత్మీయ సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా. కొండపల్లి నిహారిరిణి, డా. శ్రీనివాసరావు, డా. రామ శాస్త్రి, వెంకటరమణ శర్మ పాల్గొని ప్రసంగిస్తూ.. లక్కరాజు నిర్మల రచించిన పుస్తకాలు సామాజిక చైతన్యాన్ని నింపాయని పేర్కొన్నారు. సంపుటిలోని విశేషాలను విశ్లేషించారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు.




# అంతరిక్ష అబ్బర్వేటరీకి అందని ఆపన్న హస్తం

**వేగంగా భూవాతావరణంలోకి జారిపోతున్న నీల్ గెరల్స్ స్విఫ్ట్ అబ్జర్వేటరీని రక్షించాలన్న అమెరికా అంతరిక్ష సంస్థ- నాసా లక్ష్యం నెరవేరడంలేదు. 'లింక్' అనే ఉపగ్రహ సాయంతో దీన్ని ఎగువ కక్ష్యలోకి పంపేందుకు చేపట్టిన వినూత్న కసరత్తు విఫలమైంది.**

స్విఫ్ట్ అబ్జర్వేటరీని రక్షించడానికి గత నెల 3న 'లింక్'ను నాసా ప్రయోగించింది. లింక్‌ను కెటలిస్ట్ స్పేస్ టెక్నాలజీస్ అనే సంస్థ రూపొందించింది. ఇది రోదసిలో ప్రయాణించి.. స్విఫ్ట్‌తో అనుసంధానం కావాలి. ఆ తర్వాత స్వీయ చోదక వ్యవస్థతో అబ్జర్వేటరీని ఎగువ కక్ష్యలోకి తరలించాలి. ప్రయోగించిన కొద్దివారాల తర్వాత 'లింక్' నియంత్రణ కోల్పోయి గిరగిరా తిరగడం మొదలుపెట్టింది. ఆ తర్వాత కెటలిస్ట్ దీన్ని నియంత్రణలోకి తెచ్చుకున్నప్పటికీ ఈ సమస్య వల్ల స్విఫ్ట్‌తో లింక్ అనుసంధానం నెల రోజుల పాటు వాయిదా పడినట్లు అధికారులు తెలిపారు.

తాజాగా కెటలిస్ట్ సంస్థ మరో ప్రకటన చేసింది. లింక్‌లో దృక్కోణాన్ని నియంత్రించే యాటిట్యూడ్ కంట్రోల్ వ్యవస్థలో సమస్యలు వచ్చాయని తెలిపింది. అందువల్ల అది స్విఫ్ట్‌తో అనుసంధానమై, దాన్ని ఎగువ కక్ష్యలోకి తీసుకెళ్లలేదని వివరించింది. దీంతో ఈ ఏడాది చివర్లోగా ఆ అబ్జర్వేటరీ భూవాతావరణంలోకి ప్రవేశించి మండిపోనుంది. స్విఫ్ట్‌ను రక్షించడానికి వేగంగా స్పందించి చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయిందని నాసా పేర్కొంది.

**భవిష్యత్‌కు పాఠాలు**

లింక్ ప్రస్థానం వృథా పోలేదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దీని నుంచి పాఠాలు నేర్చుకొని భవిష్యత్‌లో పాత ఉపగ్రహాలకు సర్వీసింగ్ నిర్వహించే మిషన్లను సమర్థంగా ప్రయోగించొచ్చని వివరించారు. స్విఫ్ట్‌తో అనుసంధానం కాలేకపోయినప్పటికీ.. లింక్ ఉపగ్రహం కక్ష్యలోనే కొనసాగుతుంది. అది స్విఫ్ట్‌ను ఒడిసిపట్టడానికి బదులు.. దాని చేరువకు వెళ్లి పరిశీలన విన్యాసాలు చేపడుతుంది. ఫొటోలు తీస్తుంది. భవిష్యత్‌లో ఉపగ్రహ సర్వీసింగ్ మిషన్లకు అవసరమైన పరిజ్ఞానాలను పరీక్షించే వేదికగా ఉపయోగపడుతుంది. అయితే ఈ సర్వే ఎప్పుడు జరుగుతుందన్నది ఇంకా వెల్లడి కాలేదు.



**ప్రత్యామ్నాయం లేదు..**

22 ఏళ్ల పాటు సేవలు అందించిన స్విఫ్ట్ అబ్జర్వేటరీ.. భూ ఎగువ పొరల విస్తరణ వల్ల గాలి రాపిడికి గురై.. వేగంగా ఎత్తును కోల్పోతోంది. విశ్వంలో గామా రే విస్ఫోటం, నక్షత్ర విస్ఫోటాలు, కృష్ణబిలాల నుంచి శక్తి విడుదల వంటి పరిణామాలను పసిగట్టడం దీని విధి. వాటి గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అబ్జర్వేటరీలను అప్రమత్తం చేస్తుంది. ఇప్పటివరకూ అది 2వేలకుపైగా గామా రే విస్ఫోటాలను గుర్తించింది. బంగారం, ప్లాటినం వంటి భారీ మూలకాల పుట్టుక గురించి శోధించింది. అనేక శాస్త్రీయ అధ్యయనాలకు దోహదపడింది.

ఇంతటి ముఖ్యమైన అబ్జర్వేటరీ స్థానంలో కొత్తదాన్ని ప్రయోగించే ప్రతిపాదనేదీ నాసా తక్షణ పరిశీలనలో లేదు. దీంతో ఆ లోటును భర్తీ చేయడానికి.. ప్రస్తుతమున్న క్రియాశీల అబ్జర్వేటరీలను సమర్థంగా ఉపయోగించుకోవడంపై ఆ సంస్థ దృష్టి పెడుతుంది.

# 'ప్రైడ్ ఆఫ్ ఇండియా' అవార్డులను ప్రధానం

**హైదరాబాద్ ,నాంపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా "మేరా భారత్ మహాన్ డాన్స్ ఫెస్ట్" తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించారు. హార్టికల్చర్. అసిస్టెంట్ డైరెక్టర్
డి. చక్రపాణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన వారికి 'ప్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డుల ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి అవార్డులను ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. శిఖరం సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులతో పాటు సామాజిక సేవ చేస్తున్న వారిని ప్రోత్సహించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ డా. జవ్వాజి అంజయ్య గౌడ్




థియేటర్ ఆర్టిస్ట్, డి. నాగేందర్,
కథక్ కళాక్షేత్ర ఫౌండర్
అంజుబాబు, సామాజికవేత్త
డా. వీరభోగ వసంత రాయలు, సంస్థ అధ్యక్షుడు గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాఖ్యాతగా యోగిత వ్యవహరించారు.

# ఉరుము శక్తితో నేలకు ఎక్స్‌రే!

**శరీరంలో ఎముకల తీరుతెన్నులను పరిశీలించడానికి ఎక్స్‌రేలు ఉపయోగపడుతుంటాయి. అదేరీతిలో భూఅంతర్భాగాన్ని శోధించడానికి ఆకాశం నుంచి వచ్చే ఉరుమును ఎక్స్‌రేలా శాస్త్రవేత్తలు ఉపయోగించారు. తద్వారా భూగర్భజలాల కదలికలు, పర్యావరణ కాలుష్యం, భూమి అకస్మాత్తుగా కుంగిపోవడం వల్ల ఏర్పడే సింక్‌హోల్స్ గుర్తింపు, పునాదులు వేయడానికి ముందు భవన నిర్మాణ ప్రదేశాల విశ్లేషణను చౌకలో చేపట్టవచ్చని పేర్కొన్నారు. శరవేగంగా విమానం ప్రయాణించడం వల్ల ఏర్పడే సోనిక్ బూమ్స్, అగ్నిపర్వత విస్ఫోటాలు, ఉల్కలు గాల్లో పేలిపోవడం వల్ల ఏర్పడే ధ్వని తరంగాలు కూడా వాతావరణంలో ఇదే తరహా షాక్ వేవ్స్‌ను సృష్టించగలవు. వాటి సాయంతోనూ భూఅంతర్భాగాన్ని శోధించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.**


**ఏమిటీ ప్రకంపన?**

ఆకాశంలో మెరుపు మెరిసినప్పుడు అది తన చుట్టూ ఉన్న గాలిని స్వల్ప సమయం పాటు 27,760 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతకు వేడెక్కిస్తుంది. ఈ క్రమంలో షాక్‌వేవ్‌నూ సృష్టిస్తుంది. అది మనకు ఉరుములా వినపడుతుంది. ఆ ఉరుము.. వాతావరణం గుండా ప్రయాణించి మన చెవులను చేరుకోవడానికే పరిమితం కాదు! అది నేలను తాకినప్పుడు అందులో కొంతభాగం సైస్మిక్ తరంగాలుగా రూపాంతరం చెందుతుంది. అవి భూఅంతర్భాగంలోకి చొచ్చుకెళ్లే క్రమంలో ఏర్పడే ప్రకంపనలను 'థండర్ క్వేక్స్' అంటారు. ఇప్పటివరకూ ఇవి శాస్త్రవేత్తలకు పెద్దగా అంతుబట్టలేదు. అందువల్ల వాటిని ఏదైనా అవసరాలకు వినియోగించే దిశగా అడుగులు పడలేదు.

**ఫైబర్ ఆప్టిక్‌తో ఎక్స్‌రే**

సాధారణంగా భూఅంతర్భాగాన్ని చిత్రీకరించడానికి ప్రత్యేక సాధనసంపత్తి కావాలి. ట్రక్కుపై ఉండే వైబ్రేషన్ పరికరాలు, సెన్సర్ల సమూహం వంటివి అవసరం. ఇవి చాలా ఖరీదైనవి. వీటిని భారీ విస్తీర్ణంలో మోహరించడం కష్టం. ఈ నేపథ్యంలో ఉరుముల రూపంలో సహజసిద్ధ సైస్మిక్‌శక్తితో ప్రత్యామ్నాయ మార్గం ఉందా అన్నది శోధించేందుకు అమెరికాలోని ఒహాయో, పెన్ స్టేట్ వర్సిటీల శాస్త్రవేత్తలు పరిశోధనలు సాగించారు. ఈ క్రమంలో ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను ఉపయోగించారు.

డిస్ట్రిబ్యూటెడ్ అకౌస్టిక్ సెన్సింగ్ పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు ఈ కేబుల్‌ను వేలాది ప్రకంపన సెన్సర్లుగా మార్చారు. ఇందులో ఇంటరాగేటర్ అనే లేజర్ పల్సింగ్ కంప్యూటర్.. కేబుల్ ద్వారా కాంతిని విడుదల చేస్తుంది. భూమి నుంచి వచ్చే థండర్‌క్వేక్స్ వల్ల ఆ కేబుల్ పొడవునా ఏర్పడే చిన్నపాటి మార్పులను అది కొలుస్తుంది. ఈ ప్రయోగంలో శాస్త్రవేత్తలు 4 కిలోమీటర్ల పొడవైన కేబుల్‌ను ఉపయోగించారు. తద్వారా 2,100 సెన్సర్లతో కూడిన నెట్‌వర్క్‌ను ఆవిష్కరించారు. అది ఏకకాలంలో నేల నుంచి వచ్చే ప్రకంపనలను పసిగడుతుంది. దీని



ద్వారా రెండేళ్ల వ్యవధిలో శాస్త్రవేత్తలు 458 విస్పష్ట థండర్ క్వేక్స్‌ను నమోదు చేయగలిగారు.

**థండర్‌క్వేక్ నేలను ఎలా పరిశీలించింది?**

ఈ విధానంలో వాడిన కిటుకును సైస్మిక్ డిస్పర్షన్ అంటారు. సాధారణంగా భిన్న ఫ్రీక్వెన్సీలు కలిగిన తరంగాలు భిన్న లోతుల వరకూ ప్రయాణిస్తుంటాయి. పౌనఃపున్యాన్ని బట్టి మారుతున్న థండర్ క్వేక్ తరంగాల తీరును కొలవడం ద్వారా.. భిన్న లోతుల్లో సైస్మిక్ తరంగాల వేగాన్ని తెలుసుకోవచ్చు. ఇందులో అతిముఖ్యమైనది ఎయిర్ కపుల్డ్ ర్యాలీ వేవ్స్. వీటి సాయంతో నేలలో వంద మీటర్ల లోతు వరకూ పరిశీలనలు సాగించొచ్చు. తద్వారా అంత లోతువరకూ నేల స్వభావాన్ని తెలుసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా నగరాలు, పట్టణాల కింద ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లు ఉన్నాయి. అందువల్ల ఆకాశం నుంచి ఉరుముల సాయంతో ఉపరితలం కింది భాగాన్ని నిరంతరం పర్యవేక్షించొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**20 శాతం నేలల్లో**

ఈ విధానాన్ని పెన్సిల్వేనియాలోని స్టేట్ కాలేజ్‌లో పరీక్షించారు. అక్కడ నేలలో ఎక్కువగా సున్నపురాయి, డోలమైట్ ఉన్నాయి. భూగర్భజలాలు వాటిగుండా ప్రవహించేకొద్దీ ఆ శిలలు క్రమంగా కరిగిపోతాయి. దీనివల్ల కాలక్రమంలో పగుళ్లు, గుహలు, సింక్‌హోల్స్ ఏర్పడతాయి. థండర్‌క్వేక్ అధ్యయనం ద్వారా నాలుగు భిన్న ప్రాంతాల్లో సైస్మిక్ తరంగాలు ఒకింత నెమ్మదిగా ప్రయాణించాయని పరిశోధకులు తేల్చారు. శిలలో పగుళ్ల వల్ల ఈ 'బలహీన ప్రాంతాలు' ఏర్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ తరహా భూభాగాలు ప్రపంచవ్యాప్తంగా 20 శాతం నేలల్లో ఉన్నాయి. నాలుగోవంతు జనాభాపై అవి ప్రభావం చూపుతాయి. ఇలాంటిచోట్ల సింక్ హోల్స్, భూగర్భజలాల కాలుష్యంతోపాటు, ఇతర ప్రమాదాల వల్ల భవనాలు, మౌలిక వసతులకు, ప్రజాభద్రతకు ముప్పు ఏర్పడొచ్చు. వాటి గురించి ముందే తెలుసుకోవడం వల్ల మెరుగైన నిర్మాణం, ప్రణాళికకు వీలవుతుంది. ఇందుకు థండర్ క్వేక్ విధానం ఉపయోగపడుతుంది.

# రుచికరమైన కుకీలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు



నేడు ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను శాపాలుగా మారాయి. వాటిని ప్రయోజనకర ఉత్పత్తులుగా మార్చేందుకు ప్రపంచవ్యాప్తంగా కసరత్తు జరుగుతోంది. అమెరికాలోని దక్షిణ ఇల్లినోయీ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఒక అడుగు ముందుకేసి.. ప్లాస్టిక్ వ్యర్థాలను తినుబండారాలుగా మార్చే పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశారు.


తొలుత వాటర్ బాటిళ్లలోని పీఈటీ ప్లాస్టిక్‌ను, మొక్కజొన్న వ్యర్థాలు, ఇతర బయోమాస్‌ను ఆక్సిడేటివ్ హైడ్రోథర్మల్ డిజల్యూషన్ అనే విధానం ద్వారా ప్రాసెస్ చేశారు. తద్వారా కఠిన పదార్థాలను చిన్నపాటి తునకలుగా మార్చేశారు. వాటిని ప్రత్యేకంగా ప్రోగ్రామ్ చేసిన ఈస్ట్‌కు అందించారు. వ్యర్థాల నుంచి వచ్చిన పదార్థాలను ఆహార సంబంధ ముడిసరకులుగా మార్చే సామర్థ్యం ఈ కణాలకు ఉంది. ప్రాసెస్డ్ వ్యర్థాలను అవి ప్రొటీన్లు, ఫ్యాట్‌లు, యాసిడ్లు, ఫ్లేవరింగ్ పదార్థాలుగా మార్చాయి. వీటికి ఫైబర్, స్టార్చ్, స్వీటెనర్‌లను శాస్త్రవేత్తలు జోడించారు. అనంతరం ఆ మిశ్రమాన్ని త్రీడీ ప్రింటర్ సాయంతో కుకీలుగా మార్చారు. ప్రొటీన్ పుష్కలంగా ఉన్న ఈ కుకీలను మైక్రోబైట్లుగా పిలుస్తున్నారు. వీటిని మరింత రుచికరంగా మార్చేందుకు కూడా శాస్త్రవేత్తలు ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యర్థాల నుంచి అదనపు ఆహార సంబంధ ముడిసరకులను ఉత్పత్తి చేసే ప్రత్యేక ఈస్ట్‌లను వారు అభివృద్ధి చేశారు. ఉదాహరణకు.. మొక్కల బయోమాస్ నుంచి వెనీలా ఫ్లేవరింగ్‌ను ఉత్పత్తి చేసేలా బేకర్ ఈస్ట్‌ను ప్రోగ్రామ్ చేశారు. మరో ఈస్ట్ రకంతో పీఈటీలోని ఇథలీన్ గ్లైకాల్ నుంచి బీటా కెరోటిన్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ఇది చాలా అవసరం. దీన్ని మానవశరీరం 'ఎ' విటమిన్‌గా మార్చుకుంటుంది.

# రంజింపజేసిన సత్యాన్వేషి నాటకం

**- గోవాడ క్రియేషన్స్ వారి మరో చారిత్రక ప్రయోగం**

**హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
గోవాడ క్రియేషన్స్ థియేటర్ గ్రూప్ కళాకారులు డా. వెంకట్ గోవాడ దర్శకత్వంలో సిద్ధార్థుని జీవితం తొలి భాగం సత్యాన్వేషి నాటక ప్రదర్శనను చిలువేరు రఘురామ్ రచించిన ఈ నాటక తొలి ప్రదర్శనను కళావిపంచి బొప్పన నరసింహారావు ఆధ్వర్యంలో డా.వెంకట్ గోవాడ దర్శకత్వంలో రవీంద్రభారతిలో ప్రదర్శించారు. ప్రిన్స్ సిద్ధార్థుడు గౌతమ బుద్ధుడిగా మారడానికి ముందు అతడి జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా రూపొందించిన నాటకం కపిలవస్తు రాజ్యంలో సిద్ధార్థుడి బాల్యం నుంచి మొదలై, సమాజంలోని ఘర్షణలు, బాధలు, మరణాలు చూసి చలించిపోవడం, భార్య యశోధర, కుమారుడు రాహుల్ ను ప్రాపంచిక బంధాలను వీడి మానవ జాతి దుఃఖాలకు కారణాలు వెతుక్కుంటూ సత్యం కోసం అన్వేషిస్తూ సాగిన ప్రయాణమే ఈ నాటకం.



# హనుమంత రావు తాతాకు గానరత్న బిరుదు ప్రధానం










**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
శోభా ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో 'స్వరనీరాజనం' పేరిట సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ విశారద, ఎస్.వి. రామారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ 'బహుళాగళ గాయకులు' హనుమంత రావు తాతాకు గాన రత్న బిరుదు, కల్యా? దేశ్‌పాండే కు గానవిపంచి బిరుదులకు ప్రధానం చేశారు. సభకు ముందు గాయనీ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు శోభారాణి నిర్వహణలో గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# 'గతా రహే హమారా దిల్' సీజన్-14 సంగీత వేడుక






**హైదరాబాద్,చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26 :**
ప్రముఖ గాయకులు కిషోర్ కుమార్ స్మారకార్థం, 'చిత్రపు బ్రదర్స్ కల్చరల్ ఆర్ట్స్ ఫౌండేషన్' సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'గతా రహే హమారా దిల్' (సీజన్–14) పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.






## ఎస్. జానకి " స్వరం అజరామరం" పేరిట సిరి సంగీత విభావరి










**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
కళాసత్కార్ ఆధ్వర్యంలో సినీ నేపథ్య మధుర గాయని ఎస్. జానకి స్వర నివాళి పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు గాయకుడు రామ్ ప్రసాద్ నిర్వహణలో ప్రముఖ గాయనీ, గాయకులు పి. విజయ్‌కుమార్ డి. శ్రీనివాస్ , శేషు, శ్రీదేవి, సరస్వతి, లక్ష్మి ప్రియశ్రీ తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అలరించిన బాలీవుడ్ మెలోడీస్'






**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**




రాగమధురి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 'కమేష్ ఈవినింగ్ ఆఫ్ ఎవర్ గ్రీన్ బాలీవుడ్ మెలోడీస్' పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఎ.వి. పుల్లారావు మాట్లాడుతూ.. తమ అకాడమీ 49వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాతకాలపు ఎవర్ గ్రీన్ బాలీవుడ్ మధురమైన సంగీత విభావరిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం కామేష్ నిర్వహణలో గాయకులు యశోద , స్వప్న ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అలరించిన తెలుగు హిందీ సినీ సంగీత విభావరి










**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26 :**
వేదం కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో "సీజన్ – 14" పేరిట తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. సంస్థ నిర్వాహకుడు, గాయకుడు ఆనంద్ నిర్వహణలో ప్రశాంతి, నిర్మల, ప్రగతి, సరస్వతి, రామేశ్వరి, రుద్ర రెడ్డి, మురళి కృష్ణ, జి. శ్రీనివాస్, టి.కె.వి. మూర్తి సుబ్రమణ్యం తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136